# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
16-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 296
పేజీలు : 8

Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam | Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa





## మోగిన ఎన్నికల నగారా

మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్

జార్ఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు

రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు

ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి

రెండు రాష్ట్రాలకు పరిశీలకులగా భట్టి, ఉత్తమ్, సీతక్క

వివరాలు 2లో



### ఈవీఎంలను తప్పు పట్టడం సరికాదు

ఎగ్జిట్ పోల్స్‌కు అనుకూలంగా ఉంటే కరెక్టా: సీఈసీ

ఈవీఎంల ట్యాంపరింగ్‌పై ఎన్నికల సంఘం క్లారిటీ



2

### ఉచితాలపై సుప్రీంలో పిటిషన్..

కేంద్రం, ఈసీకి నోటీసులు

# కలిసి ముందుకెళ్దాం

## దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు: రాజ్‌నాథ్



రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు

దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం

రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్

రక్షణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం

రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి

ఇందుకోసం కేంద్రంతో కలిసి పని చేస్తాం

సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

రాజ్‌నాథ్‌కు ఘనంగా స్వాగతం పలికిన సీఎం రేవంత్



అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉంది. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, మిగతా 2లో...



### ఆత్మనిర్భర్‌లో భాగంగా..

# డేటా సెంటర్లు

దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది

మొబైల్ తయారీ రంగంలో వేగంగా విస్తరణ

ఐఎంసీ 2024లో ప్రధాని మోదీ

టెలికమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోదీ

భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదు : కేంద్ర మంత్రి సింధియా

భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలి : ఆకాశ్ అంబానీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (మనం న్యూస్):** నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ 2024 ఈవెంట్ ఈ ఏడాది ఢిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు

మొబైల్ తయారీ రంగంలో భారత్ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. గతంలో కేవలం రెండు మొబైల్ తయారీ యూనిట్లను కలిగి ఉన్న ఇండియా ప్రస్తుతం వీటి సంఖ్యను 200కు పైగా విస్తరించిందని చెప్పారు. టెలికమ్యూనికేషన్స్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో వస్తోన్న మిగతా 5లో...

# విద్యతో మాత్రమే అభివృద్ధి సాధ్యం

అన్ని వర్గాల వారు ఒకే చోట చదువుకునే దిశగా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం : మంత్రి తుమ్మల

ఖమ్మం నగరానికి నాలుగు దిక్కులా ఖబరస్థాన్‌ల ఏర్పాటుకు చర్యలు

వచ్చే సంవత్సరం నుంచి రంజాన్ పండుగకు ముందుగానే మసీదుల నిర్వహణ నిధులు విడుదల

షాదీఖానా అభివృద్ధికి మరో 50 లక్షలు మంజూరు

మసీదుల మరమ్మతులకు లక్ష చొప్పున 63 మసీదులకు చెక్కులు అందజేత



వివరాలు 5లో

## డీఎస్సీ కౌన్సిలింగ్ యధాతథం

హాజరు కావాలంటూ అభ్యర్థులకు సమాచారం

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్లు మంగళవారం ఉదయం విద్యాశాఖ ప్రకటించినప్పటికీ ఈసాంకేతిక సమస్య పరిష్కారం కావడంతో వెంటనే మళ్లీ కౌన్సిలింగ్ ప్రారంభించింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. డీఎస్సీ కౌన్సెలింగ్‌ను మంగళవారం మధ్యాహ్నం 2గంటల నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కౌన్సెలింగ్ పక్రియలో తలెత్తిన సాంకేతిక సమస్యలను అధికారులు పరిష్కరించారు. దీంతో కౌన్సెలింగ్‌కు వచ్చి వెనుదిరిగిన వారికి ఆ యా జిల్లాల డీఈవోలు కౌన్సెలింగ్‌కు రావాలని మళ్లీ సమాచారం ఇచ్చారు. డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న మిగతా 2లో...

# ఐఏఎస్‌లకు క్యాట్ బిగ్ షాక్




ఎక్కడ వాళ్లు అక్కడికి వెళ్లాల్సిందే

ఏపీ ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు

అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని లేదా?

ఐఏఎస్ అధికారుల పిటిషన్‌పై క్యాట్ కీలక వ్యాఖ్యలు

నేడు రిపోర్ట్ చేయండి : క్యాట్

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేసిన ఐఏఎస్ అధికారులకు కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (క్యాట్) బిగ్ షాకిచ్చింది. డీవోపీటీ ఆదేశాలు రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లు క్యాట్ తోసిపుచ్చింది. డీవోపీటీ ఆదేశాలను పాటించాల్సిందేనని ఐఏఎస్‌లకు తేల్చి చెప్పింది. డీవోపీటీ ఆదేశాలకనుగుణంగా ఏ స్టేట్ కేడర్ అధికారులు అక్కడి రిపోర్ట్ చేయాలని క్యాట్ ఆదేశించింది. ఐఏఎస్ అధికారుల పిటిషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు.. మిగతా 2లో...

## ఫాక్స్‌కాన్ ఘనత మాదే



లక్ష మంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఫాక్స్‌కాన్ కంపెనీని కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చింది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** లక్ష మంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఫాక్స్‌కాన్ కంపెనీని కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిందని బీఆర్ఎస్ మిగతా 2లో...

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు



రెండు వేల మందితో తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్..

విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముంది

అధికారులతో సమీక్షించిన సీఎస్

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, మిగతా 2లో...

## రాడార్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయమా?

కేటీఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** తెలంగాణకు గర్వకారణమైన రాడార్ ప్రాజెక్టుపై బీఆర్ఎస్, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మిగతా 2లో...

# కలిసి ముందుకెళ్దాం




మొదటి పేజీతరువాయి...

దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్‌ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు.. దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. 'ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.. ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతున్నా.. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం అని సీఎం అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కూడా పాల్గొన్నారు.



## రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి : సీఎం రేవంత్

రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్‌గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడురు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్‌కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌కు



సీఎం రేవంత్ ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం. తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది. ఇక్కడ వీఎల్ఎఫ్ నిర్మాణంతో సముద్ర ప్రాంతం నుంచి చొరబడే ముష్కరుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ స్టేషన్‌తో అనర్థాలు జరుగుతాయని కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేశారు. కానీ తమిళనాడులో 34 ఏళ్లుగా ఉంది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయం. కేంద్రంతో కలిసి నడుస్తాం. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు పునరాలోచించుకోవాలి. రాడార్ స్టేషన్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది. దేశభద్రత చాలా ముఖ్యం. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. దేశ రక్షణకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్దాలు చెప్పింది. ఇప్పుడు దేశ రక్షణకు సంబంధించిన అంశంలో కూడా బీఆర్ఎస్ నేతలు అవే అబద్దాలు చెబుతున్నారని సీఎం రేవంత్ విమర్శించారు.

## ఐఏఎస్‌లకు క్యాట్ బిగ్ షాక్

మొదటి పేజీతరువాయి...

అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని లేదా అని ఐఏఎస్ అధికారులను క్యాట్ ప్రశ్నించింది. బోర్డర్‌లో సమస్యలు వస్తే వెళ్తారా.. ఇంట్లో కూర్చొని సేవ చేస్తాం అంటే ఎలా అంటూ క్యాట్ నిలదీసింది. డీవోపీటీ వన్ మ్యాన్ కమిటీని వేసినప్పుడు ఎందుకు స్పందించలేదు.. కోర్టు ధిక్కరణ పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదని ఐఏఎస్‌లను క్వశ్చన్ చేసింది. ఐఏఎస్‌ల కేడర్ కేటాయింపుపై నిర్ణయం తీసుకునే అధికారం డీవోపీటీకి ఉందని ఈ సందర్భంగా క్యాట్ గుర్తు చేసింది. ఇరువర్గాల వాదనల అనంతరం డీవోపీటీ ఆదేశాలపై స్టే విధించేందుకు నిరాకరించిన క్యాట్.. ఎక్కడ కేడర్ అధికారులు అక్కడికి వెళ్లాల్సిందేనని తీర్పు వెలువరించింది. కాగా, తెలంగాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్‌లను తిరిగి ఏపీకి వెళ్లాలని.. ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు తెలంగాణ వెళ్లాలని డీవోపీటీ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. దీంతో తెలంగాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, వాణి ప్రసాద్, ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్ అధికారిని సృజన డీవోపీటీ ఆదేశాలను క్యాట్‌లో సవాల్ చేశారు. సొంత కేడర్ స్టేట్లకు వెళ్లాలన్న డీవోపీటీ ఆదేశాలను రద్దు చేస్తూ.. తమను ప్రస్తుతం పని చేస్తోన్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని వేర్వేరుగా క్యాట్‌కు విజ్ఞప్తి చేశారు. ఐఏఎస్‌ల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల కేటాయింపుపై డీవోపీటీకే పూర్తి అధికారులు ఉన్నాయని ఐఏఎస్ అధికారుల తరుపు లాయర్లు వాదనలు వినిపించారు. డీవోపీటీ సైతం క్యాట్ ముందు తమ వాదనలను వినిపించింది. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీవోపీటీ వాదనలతో ఏకీభవించింది. డీవోపీటీ ఆదేశాల ప్రకారం.. ఐఏఎస్ అధికారులు సొంత కేడర్ రాష్ట్రాలకు వెళ్లాలని క్యాట్ తీర్పు వెలువరించింది. నేటి లోపు ఐఏఎస్‌లు తమ సొంత కేడర్ స్టేట్లలో రిపోర్ట్ చేయాలని డీవోపీటీ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. క్యాట్‌లో కూడా ఊరట దక్కకపోవడంతో ఐఏఎస్‌లు తిరిగి సొంత రాష్ట్రానికి వెళ్తారా లేక క్యాట్ ఆదేశాలను న్యాయస్థానంలో సవాల్ చేస్తారా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

మొదటి పేజీతరువాయి...

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసేందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజ్జి ర్ సర్వీసెస్ నాగిరెడ్డి తెలిపారు. అదేవిధంగా ుఊాఖ బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు. ఈ బృందాలను అత్యవసర పరిస్థితిలో సంబంధిత ప్రదేశాలలో అందుబాటులో ఉంచబడతారు. శిక్షణ కోసం ఎన్‌డిఆర్ఎఫ్ సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు.

## ఉచితాలపై సుప్రీంలో పిటిషన్..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల ఉచిత హామీలపై దాఖలైన పిటిష్ప మంగళవారం సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా స్పందన కోరుతూ.. కేంద్రం, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. బెంగుళూరుకు చెందిన శశాంక్ జె శ్రీధర ఈ పిటిషన్ను దాఖలు చేశారు. పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి డీ.వై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం కేంద్రానికి, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఉచితాలను లంచంగా పరిగణించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు అయింది. ఉచితాల నియంత్రణకు ఈసీ కఠిన చర్యలు చేపట్టాలని పిటిషన్ శశాంక్ కోరారు. దీంతో గత దాఖలైన పలు పిటిషన్లతో కలిపి విచారిస్తామన్న సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా చూడాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తక్షణమే సమర్థవంతమైన చర్యలు తీసుకునేలా పోల్ ప్యానెల్ను ఆదేశించాలని అభ్యర్థించారు.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (మనం న్యూస్):** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడువు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్లు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది.




అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖా ండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తర ప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

## ఈవీఎంలను తప్పు పట్టడం సరికాదు: సీఈసీ

**న్యూఢిల్లీ :** ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మరోసారి తోసిపుచ్చారు. ఎగ్జిట్ పోల్స్‌కు అనుకూలంగా ఉంటే ఇవిఎంలు కరెక్ట్ అని లేకుంటే రాంగ్ అనే వాదన సరికాదన్నారు. ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా ప్రజలే ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తారన్నారు. ఈవీఎంలు 100శాతం ఫుల్‌ప్రూఫ్‌గా ఉన్నాయని చెప్పారు. ఈవీఎంల పనితీరుపై బీజేపీయేతర పార్టీలు తరచు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలపై సీఈసీ స్పందించారు. ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని అన్నారు. మహారాష్ట్ర, జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలోనూ ఇదే ప్రశ్నలు అడిగితే మళ్లీ మళ్లీ ఇదే సమాధానమిస్తామన్నారు.

## రెండు రాష్ట్రాలకు పరిశీలకులుగా భట్టి, ఉత్తమ్, సీతక్క

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రెండు రాష్ట్రాల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ మంగళవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేసింది. జార్ఖండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని నియమించారు. ఇక మహారాష్ట్రలోని 5 డివిజన్లకు 11 మంది పరిశీలకులను నియమించగా.. అందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కకు బాధ్యతలు అప్పగించారు.



## బడులకు తాళాలు వేస్తారా..?

### క్రిమినల్ కేసులు పెట్టండి: మంత్రి పొన్నం



**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** గురుకుల పాఠశాలల గేట్లకు తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో 70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని, గత ప్రభుత్వం కొన్నేండ్లుగా కిరాయిలు కట్టలేదని, ఇవి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిపడ్డ కిరాయిలు కాదని అన్నారు. ప్రభుత్వం వాటిని తప్పకుండా చెల్లిస్తుందని చెబుతున్నప్పటికీ, పిల్లలను బయట ఉంచి తాళాలు వేయడం కరెక్ట్ కాదన్నారు. అద్దె బకాయిలకు సంబంధించిన వివరాలు తెప్పించుకొని వాటిని విడుదల చేసేందుకు సమాయత్తమవుతున్న తరుణంలో ఎవరో చెప్పిన మాటలు విని పాఠశాల భవనాలకు తాళాలు వేయడం కరెక్ట్ కాదని మంత్రి అన్నారు. తాను సంక్షేమ శాఖ మంత్రిగా భవన యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నానని, వెంటనే తాళాలు తీయాలని, లేని పక్షంలో ప్రభుత్వ పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. పాత బకాయిలు ఇప్పించే బాధ్యత తాము తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. గురుకులాల ప్రిన్సిపాల్స్, ఆర్సీవోలు ఎక్కడైనా యజమానులు ఇబ్బంది పెట్టనట్లయితే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అన్నారు. తాళాలు వేసిన వారి భవనాలను ఖాళీ చేసి వేరే చోటకు మార్చేందుకు ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు.

## రాడార్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయమా?

మొదటి పేజీతరువాయి...

మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే దీనికి సంబంధించిన జీవోలు ఇచ్చారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేవీ రాడార్ స్టేషన్‌కు సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటున్నారని విమర్శించారు. దేశ భద్రత, సమగ్రతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారా..? అని నిలదీశారు. రక్షణ శాఖకు సంబంధించిన షిప్స్‌ను కమ్యూనికేట్ చేసే రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణకు ఎంతో పేరు వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లా అటవీ శాఖ నుంచి కేంద్ర పర్యావరణ శాఖ వరకూ అన్ని అనుమతులు పొందిందని చెప్పారు.

## డిఎస్సీ కౌన్సిలింగ్ యధాతథం

మొదటి పేజీతరువాయి...

కొత్త టీచర్లకు మంగళవారం పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన టీచర్లు ఆయా డీఈఓలు సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. అయితే సాంకేతిక కారణాలతో కౌన్సెలింగ్ వాయిదా పడింది. కాగా, కౌన్సెలింగ్ బుధవారం ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కానీ సమస్య పరిష్కారం కావడంతో మధ్యాహ్నం 2గంటల నుంచి కౌన్సెలింగ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

## ఫాక్స్‌కాన్ ఘనత మాదే

మొదటి పేజీతరువాయి...

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మరికొన్ని నెలల్లో కంపెనీ ప్రారంభం కానుండటం గర్వంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టి మరింత విస్తరిస్తారని ఆశిస్తున్నానని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హాన్ హాయ్ టెక్నాలజీ గ్రూప్‌నకు చెందిన ఫాక్స్‌కాన్ తెలంగాణలో రూ.1656 కోట్లకుపైగా పెట్టుబడితో కొంగరకలాన్‌లో పరిశ్రమను నెలకొల్పనుంది. దీనికి సంబంధించి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో 2023లో ఫాక్స్‌కాన్ ఒప్పందం చేసుకున్నది. గతేడాది మార్చి 15న కొంగరకలాన్‌లో కేటీఆర్ ఫాక్స్‌కాన్‌కు భూమిపూజ చేశారు. తాజాగా రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి సముఖత వ్యక్తం చేసింది.

# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి,అక్టోబర్ 15(మనం న్యూస్) :** పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియపై మార్కెటింగ్, సహకార, సిసిఐ, పోలీస్,అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 93 వేల ఎకరాలలో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో ఐదు పత్తి మిల్లులు ఉన్నాయని రైతులు విక్రయాలు చేసేందుకు దగ్గరలో ఉన్న మిల్లులకు ట్యాగింగ్ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన పత్తి నిల్వ ఉంచేందుకు గోదాములను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 25 వ తేదీ వరకు పత్తి కొనుగోళ్ళు ప్రారంభించాలని ప్రతి రోజుఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.తూనికలు కొలతలు శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిమాపక శాక ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు., రైతుల ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మద్దతు ధర 7521 రూపాయలుగా ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యాప్ గురించి వ్యవసాయ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ద్వారా గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాల్యానాయక్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆంజనేయులు



**చేవెళ్ల, అక్టోబర్ 15(మనం న్యూస్) :** సిరిసిల్ల ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన రంగా రెడ్డి జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నేత చేవెళ్ల అసెంబ్లీ మాజీ ఇంచార్జీ దేశమళ్ళ ఆంజనేయులు.

## శుభాకాంక్షలు తెలిపిన రామ్ నరసింహ గౌడ్



**రంగారెడ్డి,అక్టోబర్ 15 (మనం న్యూస్) :** తెలంగాణ శాసన మండలిలో బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రధాన ప్రతిపక్షం నాయకునిగా ఎ నికైనా మాజీ స్పీకర్ సిరికొండ మ ధుసూదన్ చారి ని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన గడ్డి అన్నారం వ్యవ సాయ మార్కెట్ కమి టీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్.

## కొనసాగుతున్న కోట మైసమ్మ జాతర



**కారేపల్లి , అక్టోబర్ 15 (మనం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో దశ సందర్భంగా జరిగిన జాతర మంగళవారం కొనసాగింది. ప్రతి సంవత్సరం దసరా పురస్కరించుకొని దేవదాయశాఖ ఆధ్వర్యంలో జాతరను నిర్వహిస్తారు. ఏడాది 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జాతర జరగనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం సైతం జాతర కొనసాగింది. భక్తులు వాహనాలు, ఇతర మొక్కులు చెల్లించుకునేందుకు జాతరకు తరలివచ్చారు. ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు నేతృత్వంలో దేవదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి వేణుగోపాలాచార్యులు అలా ఏర్పాట్లను చేపట్టారు. జాతర ప్రారంభానికి ముందు పోలీస్ శాఖ ముందస్తు చర్యలతో జాతర ప్రశాంతంగా కొనసాగుతుంది.

## ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

**హుజూర్ నగర్, అక్టోబర్ 15(మనం న్యూస్) :** అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యాదవ్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నుంచి గతంలో పౌర సరఫరాల,నీటిపారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డిని సూర్యాపేట జిల్లా కలెక్టర్, హుజూర్ నగర్ ఆర్డిఓ, తహసిల్దార్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవిలను కలిసి సొంత ఇల్లు లేని అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని ప్రైవేటు టీచర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశామన్నారు.విద్యార్థులను భావి భవిత పౌరులుగా తీర్చిదిద్దే ప్రైవేటు ఉపాధ్యాయులు చాలీచాలని జీతాలతో ఇల్లు లేక అద్దె ఇళ్లలో జీవితం కొనసాగిస్తూ అద్దె కట్టలేక చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## విజయదశమి సందర్బంగా పల్లెపహాడ్‌లో మాదిగ దండోరా జెండా ఆవిష్కరణ

- ముప్పై ఏండ్లుగా అలుపెరుగని పోరాటం సాగించి న్యాయం కోసం కొట్లాడి సుప్రీం కోర్టు నుండి వర్గీకరణ పట్ల అనుకూల తీర్పు సాధించాం



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 15 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో విజయ దశమి సందర్భంగా వివిధ సామాజిక, విప్లవ, రాజకీయ ఉద్యమాలలో అశువులు బాసిన అమర వీరుల స్మారకార్థం ప్రతి సంవత్సరం సామాజిక, ఉద్యమ, రాజకీయ జెండాలు గ్రామంలో ఎగుర వేయడం జరుగుతుంది.అందులో భాగంగా ఎమ్మార్పియాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తున్న మాదిగ దండోరా (ఎమ్మార్పియాస్ ) పల్లే పహాడ్ గ్రామ శాఖ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ముప్పై ఏండ్లుగా మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో యస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి న్యాయం కోసం కొట్లాడి అత్యున్నత సుప్రీం కోర్టు నుండి వర్గీకరణ పట్ల అనుకూల తీర్పు సాధించాం అని తక్షణమే తెలంగాణ లో యస్సీ వర్గీకరణ అమలు చేయాలనీ కమిటీలు, కమిషన్లతో కాలాయాపన చేయొద్దని వర్గీకరణ అమలు అయ్యేదాకా ఎంపిక పరీక్షల, ఉద్యోగాల భర్తీ నిలుపుదల చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, యం ఆర్ పీ యస్, యం యస్ పీ మండల, గ్రామ శాఖ నాయకులు పందుల భిక్షపతి మాదిగ, శ్రీరాములు మాదిగ, గజ్జెల్లి పవన్ మాదిగ,జీడీ ఎలందర్ మాదిగ,గజ్జెల్లి శంకర్ మాదిగ, యాదగిరి మాదిగ, పరుశరామ్ మాదిగ, చంద్రయ్యమాదిగ, మహేష్ మాదిగ, క్రాంతి మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి



- జానకి రెడ్డి

**నాగార్జునసాగర్, అక్టోబర్ 15(మనం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం నాగార్జున సాగర్‌లో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితీ జానకి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దాసరి వెంకన్న మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మానిఫెస్టోకు సంబంధించి ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని మాటిచ్చారని, అందుకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టు బడాలని వారన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కేసుల పాలైన ఉద్యమకారులను,గుర్తించటానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు ఆర్థికంగా చితికిపోయారని, ఎక్కడా కూడా జీవనోపాధి దొరకకా అనేక ఒడిదుడుకుల మధ్య వారి జీవితాన్ని సాగిస్తున్నారని,ఉద్యమ సమయంలో ఎఫ్ఐఆర్ లో లేని ఉద్యమకారులను కూడా గుర్తించి వారికి న్యాయం చేయాలని, ఉద్యమకారుల న్యాయబద్ధమైన కోరికలను నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నల్లగొండ కో-ఆర్డినేటర్ అప్పల, నాగరాజు,జిల్లా ప్రధానకార్యదర్శి, లవి శెట్టి రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి రామకృష్ణ ,తదితరులు, సమావేశంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచాల స్కిల్ టెస్ట్

- కౌండిన్య గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘం సభ్యులు



**కోదాడ,అక్టోబర్ 15(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాటమయ్య రక్షణ కవచాల స్కిల్ టెస్ట్ లను మంగళవారం పట్టణ పరిధిలోని కట్టకొమ్ముగూడెం రోడ్ లో నిర్వహించారు.అనంతరం గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీలో కౌండిన్య గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్ ఎనలేని కృషి చేశారని అన్నారు.గత 5 సంవత్సరాల కంటే ముందు తాత, ముత్తాతలకు ఉన్న లైసెన్సులే తప్ప యువతకి నూతన లైసెన్సులు మంజూరు కాలేదని అన్నారు.కోదాడ,హుజూర్ నగర్ నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి నేను ఉన్న అని భరోసా ఇచ్చి లైసెన్సులు ఇప్పించడం జరిగిందని గౌడ కులస్తులు పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 60 శాతం లైసెన్సు లు కెఎల్ఎన్ ప్రసాద్ ఇప్పించడం జరిగిందని అన్నారు.లైసెన్సు లేని వారు ఎవరైనా ఉంటే తమకు తెలియజేస్తే కెఎల్ఎన్ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్ళి నూతన లైసెన్సు మంజూరు అయ్యేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోల మార్ఫింగ్ కేసులో ఇద్దరు అరెస్ట్



- ఒకరు మాజీ సర్పంచ్.. మరొకరు ?

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** సోషల్ మీడియాతో మంచి ఏమేరకు ఉందో.. ఆ మేరకు చెడు కూడా ఉందని చెప్ప వచ్చు. ప్రస్తుత కాలంలో ఎవరినైనా ట్రోలింగ్ చేయడం ఫ్యాషన్ గా మారింది. మహిళ లను అయితే మితిమీరి ట్రోలింగ్ చేస్తున్న పరిస్థితి. అయితే కొంత వరకు ఓకే కానీ హద్దు లు దాటితే మాత్రం కటకటాల పాలు కావాల్సిందే. ఇటీవల పలువురు యూట్యూబర్స్ కూడా ఇదే తరహాలో జైలు పాలయ్యారు. తాజాగా మరో ఇద్దరిని కూడా పోలీసులు అరె స్ట్ చేశారు. గత కొద్ది రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ పథ కం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎంపీ రఘునందన్ పా ల్గొన్నారు. ఈ సంధర్భంగా సోదరి భావనతో రఘునందన్.. ఆ సమావేశంలో దండను అందించారు మంత్రి సురేఖకు. దీనితో పార్టీలు వేరైనా సోదర, సోదరీ భావాన్ని చాటి చెప్పిన వీరిని చూసి అక్కడి ఇరు పార్టీల నాయకులు ముచ్చటపడ్డారు. అయితే ఆ వీడియో లు సోషల్ మీడియాలో పోస్ట్ కాగా.. కొందరు ఆకతాయిలు ట్రోలింగ్స్ మొదలుపెట్టారు. ఈ ట్రోలింగ్స్ శృతి మించగా పలుమార్లు ఎంపీ రఘునందన్ హెచ్చరించారు కూడా. మం త్రి కొండా సురేఖ కామెంట్స్ దేశవ్యాప్తంగా వైరల్ కావడానికి పునాది కూడా ఈ ట్రో లింగ్స్ అనే చెప్పవచ్చు. మంత్రి సురేఖ కూడా ట్రోలింగ్స్ బ్యాచ్ ని వదిలే ప్రసక్తే లేదని కూ డా హెచ్చరించారు. ఆ తర్వాత తన ట్రోలింగ్స్ పై మాట్లాడుతూ.. మాజీ మంత్రి కేటీఆర్ లక్ష్యంగా విమర్శలు చేయడం, అలాగే అక్కినేని ఫ్యామిలీ వ్యక్తిగత విషయాలను కూడా మంత్రి మాట్లాడడం.. సారీ చెప్పడం.. అదే అంశం కోర్టుల వరకు వెళ్లడం అందరికీ తెలిసిన విషయమే. ఈ ట్రోలింగ్స్ ని మాత్రం సీరియస్ గా తీసుకున్నారు ఎంపీ రఘునందన్. స్వతహాగా న్యాయవాదైన రఘునందన్ చట్టబద్ధంగా బాధ్యులకు శిక్ష పడాలన్న ఉద్దేశంతో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ ట్రోలింగ్ కారకులు ఎవరనే రీతిలో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ దశలోనే తాజాగా.. ఇరువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫోటోలను అసభ్యంగా ఎడిట్ చేశారని గుర్తించిన పోలీసులు.. ట్రోలింగ్స్ కారకులుగా నిజామాబాద్కు చెందిన మాజీ సర్పంచ్ దేవన్న, జగిత్యాలకు చెందిన వ్యాపారవేత్త మహేష్ లను అరెస్ట్ చేశారు. వీరిని న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. ఏదైనా గీత దాటితే.. తిప్పలు తప్పవనేందుకు ఇదే ఉదాహరణ అంటున్నారు ప్రజలు.

## మరోసారి హస్తినాకు సీఎం రేవంత్‌రెడ్డి ఆశావహుల్లో ఉత్కంఠ

**హైదరాబాద్,అక్టోబర్ 15 (మనం న్యూస్) :** సీఎం రేవంత్‌రెడ్డి నేడు దిల్లీ బాట పట్టనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ పెద్దలతో కీలక చర్చలు జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే క్యాబినెట్ విస్తరణపై పార్టీ అగ్రనేతలతో భేటీ కానున్నట్లు సమాచారం. మరోవైపు గురువారం దిల్లీలో అత్యంత కీలకమైన సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహిస్తున్నారు. తెలంగాణ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే ఈ భేటీలో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం దిల్లీ వెళ్తున్నారట. దీంతో మంత్రి పదవిపై గంపెడు ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యేలు రేపటి సమావేశంపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారట. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 10 నెలలు గడిచిపోతోంది. అయితే చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ అంశాన్ని ఈసారి సాధించుకువస్తారని తెలుస్తోంది. గత డిసెంబర్ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. అయితే అప్పట్నుంచి నేటివరకు పూర్తి స్థాయిలో మంత్రివర్గ విస్తరణ పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఈ విషయంపై దిల్లీలోని అధిష్ఠానంతో మాట్లాడేందుకు రేవంత్‌రెడ్డి ఇప్పటికే చాలాసార్లు హస్తినలో పర్యటించారు. మరోవైపు రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాలపై హైకమాండ్తో చర్చించనున్నట్లు గాంధీభవన్ వర్గాలు భావిస్తున్నాయి.తాజాగా హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు ముందే తెలంగాణ క్యాబినెట్ను విస్తరించాలని పార్టీ పెద్దలు ఆశించారు. కానీ తా రాష్ట్రాల్లో ఎన్నికలపైనే కాంగ్రెస్ అగ్రనేతలు దృష్టి కేంద్రీకరించడంతో క్యాబినెట్ విస్తరణ సాధ్యం కాలేదు. దీంతో నేటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారు. అనంతరం ప్రత్యేకంగా సోనియా, రాహుల్, ఖర్గేలతో సమావేశమై క్యాబినెట్ విస్తరణపై చర్చించనున్నారట. ఫలితంగా కొత్త మంత్రుల జాబితాతోనే తెలంగాణకు తిరిగు పయనమవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## అద్దె చెల్లిస్తేనే తాళం తీస్తా

- ఎంజెపి గురుకుల పాఠశాల భవన యజమానులు
- వెనుతిరిగి వెళ్లిన పిల్లలు ఉపాధ్యాయులు



**రేగొండ, అక్టోబర్ 15(మనం న్యూస్) :** ఏడాదికాలంగా అద్దె బకాయిలు చెల్లించనందుకు మండలంలోని లింగాల క్రాస్ లోని తెలంగాణ మహాత్మా జ్యోతి రావు పూలె బాలికల గురుకుల పాఠశాల నిర్వహిస్తున్న ఇంటి యజమాని, రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావు పూలె బాలుర గురుకుల పాఠశాల కు మంగళవారం ఉదయం తాళం వేసుకున్నారు. సెలవులు ముగించుకొని పాఠశాల విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రిన్సిపాల్ తో పాటు ఇతర సిబ్బందిని లోనికి వెళ్లనివ్వలేదు. దీంతో వారంతా పాఠశాల ముందు రోడ్డుపైనే ఉండాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఇంటి యజమానులు చిర్ర మహేందర్, కటకం రాజు లు మాట్లాడుతూ గత 12 మాసాలుగా ప్రభుత్వం అద్దె బకాయిలు చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెల అద్దె బకాయిలు చెల్లించాలని పేర్కొంటూ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి విసిగిపోవడంతో పాటు చివరకు భవనాలకు తాళాలు వేస్తామని నోటీసులు ఇచ్చామని, అయినా ప్రభుత్వానికి స్పందన లేదని అన్నారు. బకాయిలు చెల్లించిన పిదపనే తాళాలు తీస్తామని స్పష్టం చేశారు.

## బాలికలు చదువులో రాణించాలి

- జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య



**భూపాలపల్లి,అక్టోబర్ 15(మనం న్యూస్) :** బేటి బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సుభాష్ కాలనీ అంగన్వాడి కేంద్రం లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిడబ్ల్యూ మాట్లాడుతూ ఆడపిల్లలపై ఉండే వివక్షత హింస బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని, మహిళలు నేడు పురుషులకు సమానంగా రాణిస్తున్నారని, ఆడపిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేసి ఇబ్బందులకు గురి చేయొద్దని ,ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకమును ఉపయోగించుకోవాలని 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఏమైనా సమస్యలు వస్తే 1098 నెంబర్ ని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అనూష ,అకౌంటెంట్ సురేష్, సూపర్వైజర్స్ అరుణ, రజిత చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి, కేస్ వర్కర్స్ కళావతి , సాయిరాం అంగన్వాడి టీచర్ వసంత, మహిళలు , తదితరులు పాల్గొన్నారు

## ప్రో కబడ్డీ క్రీడాకారులకు ఉప్పల ఫౌండేషన్ చేయూత



**రంగారెడ్డి, అక్టోబర్15(మనం న్యూస్) :** అండర్ 14 ప్రో కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నాగోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, షూస్ ను ఏసిపి నరేష్ రెడ్డితో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కలిసి క్రీడాకారులకు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయాలని ఆయన అన్నారు.చదువుతో పాటు క్రీడల్లో రాణించి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలి అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయం అని ఆయన అన్నారు.అనంతరం క్రీడాకారులను ఉప్పల శ్రీనివాస్ గుప్త అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోచ్ శంకర్, మమత , వెంకటేష్, రవి కుమార్ జయప్రద ,మాధవి, విమల తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల విషయంలో భట్టి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** గురుకుల పాఠశాలల విషయంలో డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇకపై గురుకుల కార్యదర్శి రోజూ ఒక పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నాణ్యతతో కూడిన విద్యాబోధన, సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ఆ శాఖ కార్యదర్శులతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల భవనాల అద్దె చెల్లింపునకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అద్దె భవనాల యజమానులతో మాట్లాడి అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# జర్నలిస్టు యూసుఫ్‌ను వెంటనే విడుదల చేయాలి

- జైల్లో జర్నలిస్టు యూసుఫ్‌ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**కరీంనగర్, అక్టోబర్ 15 (మనం న్యూస్) :**జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టడం అన్యాయమని, అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ లు డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతిరెడ్డి, బాపురావు, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ లతో కరీంనగర్ జిల్లా జైల్లో ఉన్న జర్నలిస్టు యూసుఫ్ ను కలిసారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన విషయాలను జర్నలిస్టు యూసుఫ్ ను అడిగి తెలుసుకున్నారు.తాను ఏ తప్పు చేయలేదని, పోలీసులు కావాలని తనపై తప్పుడు కేసు పెట్టారని జర్నలిస్టు యూసుఫ్ చెప్పారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూరాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీసులు ఇటీవల తమ ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు పెట్టడం సహించరానిదని అన్నారు. యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని,అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నూతన ఏజిపి పుప్పాల భానుకృష్ణకి సన్మానం



**వేములవాడ, అక్టోబర్ 15 (మనం న్యూస్):** వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎజిపిగా నియమితులైన పుప్పాలభానుకృష్ణను మంగళవారం బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఇరుకుల్ల అశ్విన్, కో కన్వీనర్ జెట్టి శేఖర్, న్యాయవాదులు విద్యాసాగర్ రావు, పిట్టల మనోహర్, పొత్తూరి అనిల్ కుమార్, పురుషోత్తం, కమటం అంజయ్య, గుండా రవి, రాజూరి రమేష్, రేగుల రాజ్ కుమార్, బొజ్జ నరేష్, కనికరపు శ్రీనివాస్, గుడిపెల్లి మహేష్ మహిళ న్యాయవాది పావని తో పాటు తదితరులు ఉన్నారు.

## సెయింట్ జార్జ్ పాఠశాలలో వార్షిక క్రీడా సంబరాలు



**కొత్తపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్ ):** కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ పాఠశాలలో మంగళవారం వార్షిక క్రీడా సంబరాలు ప్రారంభించారు.మొదటగా విద్యార్థులు ఆటల యొక్క ప్రాము ఖ్యతను తెలుపుతూ అద్భుతమైన నృత్య ప్రదర్శన మరియు ప్రసంగాలతో అలరించారు. తదుపరి చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి , ప్రి న్సిపల్స్ భార్గవ్, నిరంజన్, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి లు టార్చ్ తో రన్ చేసి ఆటలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మ న్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దృఢత్వం కూడా ఎంత ముఖ్యమని మరియు పాఠశాలలో చదివేపుడే వాళ్లకి ఈ అవకాశం వస్తుందని, ఈ వార్షిక క్రీడా సంబరాలు ఈ నెల 15, 16 17 లలోమూడు రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. మొ దటి రోజు అథ్లెటిక్స్ రెండవ రోజు క్రికెట్, ఖో-ఖో మరియు బాస్కె ట్బాల్, మూడవరోజు వాలీబాల్ హ్యాండ్ బాల్ మరియు టేబుల్ టెన్నిస్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఆటలు కేవలం సెయింట్ జార్జ్ విద్యార్థులకు ఈ ఆటలు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని వాక్యా నించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ జగన్, రజిత, సత్బీర్, వెంకటేష్, కవిత, సాయినాథ్, సత్యేందర్ మరియు అమన్ ప్రీత్ లు పాల్గొన్నారు

## బిజెపిలో చేరిన వెంకటరెడ్డి

**మెట్ పల్లి అక్టోబర్ 15 ( మనం న్యూస్):** పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు ముత్యాల వెంకట రెడ్డి (అన్నమయ్య హాస్పిటల్) మంగళవారం నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరాడు ఆయనకు ఎంపీ అరవింద్ భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు వెంకట రెడ్డి గతంలోకి 2009 లో లోక్ సత్తా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశాడు తరువాత టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పార్టీ కోసం పని చేశాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి పనులు ఆలోచన విధానం భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, అలాగే ఎంపీ ధర్మపురి అరవింద్ చేస్తున్న అభివృద్ధి పనులు నచ్చి ఈరోజు నిజామాబాద్ ఎంపీ (ఆఫీస్ )కార్యాలయంలో గౌరవ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు తెలిపారు ఆయనతోపాటు రైతు నాయకులు బోతుకూరి రాజారెడ్డి, గోనెల రాజరెడ్డి, బద్దం గంగాధర్, పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ అడ్వకేట్ నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

## నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 15 (మనం న్యూస్):**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు ఉచిత భోజనం, వసతితో మూడు నెలల పాటుగా సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ , సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంపొందించి హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. అలాగే ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు పదవ తరగతి సర్టిఫికేట్ తో సంబంధిత పోలీస్ స్టేషన్లో మంగళవారం నుండి 18వ తేదీ శుక్రవారం సాయంత్రంలోగా పెరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## జీతాలు ఇవ్వండి

**వీణవంక, అక్టోబర్15(మనంన్యూస్):**గత రెండు నెలల నుండి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మధ్యాహ్నభోజన కార్మికులకు జీతాలతో పాటు మెస్ చార్జీలు చెల్లిచడంలేదని దీనివల్ల తాము ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలోని ఆయా గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలతో పాటు మెస్ చార్జీలు కూడా చెల్లించాలని మధ్యాహ్నభోజన కార్మికులు కోరారు.

## మహాధర్నాను విజయవంతం చేయండి

**వీణవంక, అక్టోబర్ 15 (మనంన్యూస్):**తెలంగాణ ట్రాన్స్కో ఆర్టిజెన్ కార్మికుల కన్వర్షన్ కోసం ఈ నెల 17న వరంగల్‌లో నిర్వహించే మహాధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ట్రాన్స్కో ఆర్టిజెన్ కార్మికుల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊట్ల ప్రభుదాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.

# రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదు



- దున్నపోతుపై వర్షం పడినట్టు ప్రభుత్వ పరిస్థితి ఉంది
- హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, అక్టోబర్ 15 (మనం న్యూస్):** వివిధ ప్రాంతాల నుంచి చికిత్స కోసం నిత్యం వందలమంది ప్రభుత్వాసుపత్రికి వస్తుంటారని, వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖి చేసిన అనంతరం డాక్టర్లు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణీల పట్ల సోమవారం డాక్టర్లు డెలివరీ నిర్వహించకుండా ఆలస్యం చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. పేదల ఆరోగ్యం కోసమే ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ ఉంటుందని, ఒక్క రోగి కూడా ఆస్పత్రిలో ఇబ్బంది పడకూడదని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు ప్రభుత్వాసుపత్రిలో వైద్యం పూర్తిస్థాయిలో అందేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ స్థాయిలో చికిత్స అందడం లేదని అన్నారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే దున్నపోతుపై వర్షం పడినట్లుగా ఉందన్నారు. కెసిఆర్ హయాంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు 200లకు పైగా ప్రసవాలు జరిగేవని ప్రస్తుతం ఆస్థాయి గణనీయంగా పడిపోయింది అన్నారు. గత రెండు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రి పై ఒత్తిడి తీసుకురావడంతో డెలివరీల సంఖ్య వందకు పెరిగాయని భవిష్యత్తులో వీటిని 200కు పైగా పెంచాలని డాక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం ఉంటే కెసిఆర్, బీఆర్ఎస్ నాయకుల మీద తీర్చుకోవాలి తప్పా పేద ప్రజల పైన కాదన్నారు. హుజురాబాద్, జమ్మికుంట ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతగా ఉందని వెంటనే పూర్తిస్థాయిలో సిబ్బందిని నింపాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గైనకాలజిస్ట్ తో పాటు అనస్తీష్టును వెంటనే కేటాయించాలని, అలాగే జమ్మికుంట కూడా గైనకాలజిస్ట్ను నియమించాలన్నారు గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ తో పాటు డెలివరీ అయిన తర్వాత కెసిఆర్ కిట్ ని కూడా అందించాలన్నారు. కెసిఆర్ కిట్ కి పేరును మార్చిన పరవాలేదని, గర్భిణీ స్త్రీలకు గతంలో మాదిరిగానే ఆడపిల్ల పుడితే 13000 మగ బిడ్డ పుడితే 12000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమాన్ని కూడా తిరిగి చేపట్టాలన్నారు. డాక్టర్లపై తమకు గౌరవం ఉందని ఆ గౌరవాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఎమ్మెల్యే వెంట అడిషనల్ . డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందూలాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారెడ్డి, ఆర్ ఏం ఓ సుధాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ కన్వీనర్‌గా జోగిరెడ్డి

- నియోజకవర్గ కన్వీనర్‌గా ఎడ్ల జోగిరెడ్డి



**తిమ్మాపూర్, అక్టోబర్ 15( మనం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజక వర్గస్థాయి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్‌గా ఎడ్ల జోగిరెడ్డిని నియామకం చేసినట్లు రాష్ట్ర తెలం గాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్( చైర్మన్) చీమ శ్రీనివాస్ ప్రకటించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రానికి చెందిన ఎడ్ల జోగి రెడ్డి 2001 నుం డి తెలంగాణ ఉద్యమంలో వంట వార్పు, రాస్తా రోకోలు, సకల జనుల సమ్మె, వంటి అనేక ఉద్యమ పోరాట దీక్షల్లో చురుకుగా పాల్గొన్నారు, జలదృశ్యం నుండి మొదలుకొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వరకు కెసిఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీలో క్రియా శీలకంగా వ్యవహరించారు. అదే విధంగా తిమ్మా పూర్ మండలం జెడ్పిటిసిగా ఎడ్ల భాగ్య-జోగిరెడ్డి ఐదేళ్లు పనిచేసి పార్టీని జిల్లా, నియోజక వర్గ స్థాయిలో మరింత బలోపేతం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎడ్ల జోగిరెడ్డి చేసిన సేవలకు గాను ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎడ్ల జోగిరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమం పుట్టి దాదాపు 23 ఏళ్లు పూర్తి అయినవి, తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వా, కేసిఆర్ పాలనలో అమర వీరులు, ఉద్యమ నా యకులు, కార్యకర్తలు, జర్నలి స్టులను విస్మరించి నందునే ప్రజలు తగిన గుణ పాఠం చెప్పి అధికారం నుండి గద్దె దింపారని అన్నారు. ప్రస్తు త కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఉద్యమకారుల ను గుర్తించి తగిన ప్రాధాన్యతనిస్తూ ఉద్యమకా రులకు పెన్షన్లు, ఇం డ్ల స్థలాలు, వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూర్చి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. నా నియామకానికి సహకరించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్, జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి లతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులకు, జిల్లా బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.

# నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక యాప్




- డిగ్రీ కళాశాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా
- కరీంనగర్ పలు కళాశాలలో పర్యటించిన డాక్టర్ వి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ ఎడ్యుకేషన్,అక్టోబర్15( మనంన్యూస్):**తెలంగాణ లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువత కోసం వారు ఉద్యో గాలు సాధించేలా ఒక ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామని, ఈ దీపావళి పండుగ రోజు ఆ యాప్ ను ప్రారంభించి నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తీసుకు వస్తా నని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీ నరేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలలను సందర్శించారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. డిగ్రీ కళాశాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదలకు ప్రభుత్వంతో మాట్లాడి పెండింగ్ బకాయిలను విడుదల చేయిస్తానని అన్నారు... ప్రైవేట్ విద్యా సంస్థల అధ్యాపకులు, ఉపాధ్యాయులకు సైతం హెల్త్ కార్డులు వచ్చేలా కృషి చేస్తానని. కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను పరి ష్కరిస్తానని, ఓల్ పెన్షన్ స్కీం తీసుకు వచ్చేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్ద తు తెలిపి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను మంజూరు చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వెంటనే స్పందించాలి

**జమ్మికుంట రూరల్ ,అక్టోబర్ 15 (మనం న్యూస్):**తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక బంద్ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేక పోవడం వలన ప్రైవేటు కళాశాలలు నడపలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు కావలసిన విద్యపై దృష్టి సారించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనికోరారు.ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి సాయం



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 15 (మనం న్యూస్):** రాజన్న సిరిసిల్లలోని గణేష్ నగర్ కు చెందిన కోడం హరికిషన్ కుమారుడు బోన్ క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్నాడని తమ కుమారుడిని ఆదుకోవాలని బాలుడి తండ్రి జిల్లా కలెక్టర్‌కి విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బాధితుడికి ఒక లక్ష 42 వేల చెక్కు మంజూరు చేశారు, చెక్కును ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం చెక్కును మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్‌లకు బాధితుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం



**వీణవంక,అక్టోబర్15(మనంన్యూస్):**మండలంలోని బేతిగల్ గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారంతో ముగిసాయి. కొక్కిరాల కిరణ్‌రావు ,గుజ్జుల అమరేందర్‌రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ గ్రామస్తులను కనువిందు చేసింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సిలివేరు రంజిత్, గొట్టెశ్యామ్ తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**కొత్తపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్):**కొత్తపల్లి మండలం లోని చింతకుంట గ్రామంలోని రైతుసంఘ భవనంలో జరిగే సహకార భారతి రాష్ట్ర మహాసభ పోస్టర్ ను వ్యవసాయ శాఖ ఎడిఎ కె. రణధీర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ జరిగే సహకార భారతి రాష్ట్ర మహాసభకు పెద్ద ఎత్తున రైతులు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ మామిడి కృష్ణ, ఎఇఓ సిహెచ్ రాంరెడ్డి, రైతు సంఘము అధ్యక్షులు, సంఘ కన్వినర్, సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన విహెచ్‌పి సభ్యులు



**జగిత్యాల, అక్టోబర్ 15 (మనం న్యూస్):** జిల్లా లో వినాయక చవితి నిమర్జనం, బతుకమ్మ, దసరా సంబరాలను, దుర్గా నవరాత్రులలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా పండగలను జరుగుటకు.సహకరించినందుకు విశ్వహిందూ పరిషత్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని కల్లు గీత కార్మికుడు ఆత్మహత్య

**బోయిన్‌పల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** బోయిన్‌పల్లి మండలం రామన్నపేట గ్రామం లో మంగళ వారం నల్లగొండ శంకరయ్య గౌడ్ (65) అనే కల్లు గీత కార్మికుడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మ అత్య చేసుకున్నాడు.గ్రామ స్తుల వివరాల ప్రకారం శంకరయ్య కల్లు గీత కార్మికుడుగా పనిచేసుకుంటు జీవనం సాగిస్తుండగా, గత కొద్దీ సంవత్సరాల క్రితం కుష్టు వ్యాధి సోకి బాధపడుతున్నాడు దీంతో జీవితంపై విరక్తి చెంది ఉరి పెట్టుకొని మృతి చెందినట్లు మృతుని కుమారడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నారు.

# ఆత్మనిర్భర్‌లో భాగంగా.. డేటా సెంటర్లు

మొదటి పేజీతరువాయి...









మార్పులను గమనిస్తూ ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించాలని ప్రధాని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్(ఐఎంసీ) 2024 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ..'భారత్ ఒకప్పుడు వివిధ దేశాల నుంచి మొబైళ్లను భారీగా దిగుమతి చేసుకునేది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ప్రపంచానికి అవసరమయ్యే ఫోన్లను భారత్ ఎగుమతి చేస్తోంది. గతంలో కంటే దేశీయంగా ఆరు రెట్లు ఎక్కువ మొబైల్ ఫోన్లను ఉత్పత్తి చేస్తున్నాం. డిజిటల్ సాంకేతికతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీలో వచ్చే ఆవిష్కరణలకు భారత్ నాయకత్వం వహించాలి. దేశంలో టెలికమ్యూనికేషన్స్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వేగంగా వృద్ధి చెందుతుంది. స్థానికంగా రెండేళ్ల క్రితమే 5జీ సేవలు ప్రారంభించాం. కానీ అది ఎంతో వేగంగా విస్తరిస్తోంది. దేశంలోని దాదాపు ప్రతి జిల్లాలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్ రెండో అతిపెద్ద 5జీ మార్కెట్‌గా మారింది. ప్రతి భారతీయుడు నెలలో దాదాపు 30 జీబీ డేటాను వినియోగిస్తున్నాడు. ఇంటర్నెట్ అవసరాలు, డిజిటల్ లావాదేవీలు పెరగడం ఇందుకు ఒక కారణంగా ఉంది. దేశీయంగా యూపీఐ, ఓఎన్డీసీ వంటి పబ్లిక్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ఆదరణ పెరుగుతోంది. అయితే పెరుగుతున్న టెక్నాలజీని మాత్రం అందరూ మంచి కోసమే వాడుకోవాలి' అని చెప్పారు.

### గూగుల్ న్యూక్లియర్ పవర్ కొనుగోలు

కార్యక్రమంలో జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ ఛైర్మన్ ఆకాష్ అంబానీ మాట్లాడుతూ..'ప్రభుత్వ యంత్రాంగం సాయంతో ఇండియా మొబైల్ కాంగ్రెస్ ప్రపంచ స్థాయికి చేరింది. ఇది డిజిటల్ ఆవిష్కరణలు, సంస్థల మధ్య సహకారానికి వేదికగా నిలిచింది. ప్రస్తుతం దేశంలో 5జీ నెట్‌వర్క్ సేవలు దూసుకుపోతున్నాయి. ప్రపంచంలో డిజిటల్ సూపర్ పవర్గా ఇండియా ఎదుగుతోంది. రాబోయే రోజుల్లో 6జీతో మరింత మెరుగైన సేవలందించనున్నాం. మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ స్వీకరణలో గతంలో 155వ స్థానంలో ఉన్న భారత్ ప్రస్తుతం అతిపెద్ద డేటా మార్కెట్గా ఎదిగింది. గ్లోబల్గా మూడో అతిపెద్ద యునికార్న్ హబ్‌గా మారింది. ప్రపంచంలోనే నం.1 యూపీఐ డిజిటల్ చెల్లింపు వ్యవస్థగా నిలిచింది. ఈ అభివృద్ధిలో జియో భాగమైనందుకు సంతోషంగా ఉంది. భారత్ వృద్ధి చెందేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. 2047 నాటికి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకోవడానికి ఏఐ కీలకంగా మారనుంది. కేంద్ర ప్రభుత్వం ఈమేరకు సమగ్ర ఏఐ సేవలందించే సంస్థలను ప్రోత్సాహించాలి. ప్రభుత్వం డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను అమలు చేసేలా చర్యలు చేపట్టాలి. ఏఐ ఆధారిత మెషీన్ లెర్నింగ్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్న భారతీయ కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించాలి' అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

## ప్రజావాణికి 406 దరఖాస్తులు

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 406 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖకు సంబంధించి 174, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38, విద్యుత్ శాఖకు సంబంధించి 38, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 34, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 30, ఇతర శాఖలకు సంబంధించి 92 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## భారత్-కెనడా మధ్య దౌత్య వివాదం..

- **విద్యార్థులకు ఇబ్బందులు తప్పవా?**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** గత కొంతకాలంగా భారత్-కెనడా నడుమ కొనసాగుతున్న దౌత్య వివాదం తీవ్ర స్థాయికి చేరింది. ఖలిస్తానీ వేర్పాటు వాది హరిదీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత పరిస్థితి మరింత ఉద్రితంగా మారింది. ఈ హత్య కేసుతో సంబంధం ఉన్న నిందితుల లిస్టులో ఏకంగా భారత హైకమిషర్ సంజయ్ కుమార్ వర్మ పేరును చేర్చడం సంచలనం కలిగించింది. గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ బ్యాచ్ తో కలిసి భారత ఏజెంట్లు కెనడాలో ఉగ్రవాదాన్ని పెంచి పోషించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ కెనడా భారత్ పై సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే భారత్ లోని తమ దౌత్యవేత్తలను మూడింట రెండు వంతుల మందిని వెనక్కి పిలిపించుకుంది. మరోవైపు ఆరుగురు భారతీయ దౌత్యవేత్తలను తమ దేశం విడిచి వెళ్లిపోవాల్సింది ఆదేశించింది. అటు వెంటనే వెనక్కి వచ్చేయాలని దౌత్య అధికారులకు భారత్ సూచించింది. కెనడా తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత్ ప్రతిష్టను దిగజార్చేలా అసత్య ప్రచారాలు చేస్తుందంటూ మండిపడింది. నిజ్జర్ హత్యతో భారత్‌కు సంబంధాలు ఉన్నాయని ఆధారాలు చూపించకుండా అసత్య ఆరోపణలు చేస్తుందని ఫైర్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దౌత్య యుద్ధం మొదలయ్యింది.

### వీసాల జారీపై కెనడా-భారత్ వివాద ప్రభావం

భారత్, కెనడా నడుమ దౌత్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో వీసాల జారీతో పాటు ఇండియన్ స్టూడెంట్స్ మీద ప్రభావం పడే అవకాశం ఉంది.

# విద్యతో మాత్రమే అభివృద్ధి సాధ్యం



**ఖమ్మం, అక్టోబర్ 15 (మనం బ్యూరో):** విద్యతో మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని, మన పిల్లలకు తప్పనిసరిగా మంచి విద్య అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం ఉర్దూ షాదీఖానాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఖమ్మం నియోజక వర్గంలో ఉన్న 63 మస్జిద్‌లకు, మస్జిద్ ఒక్కటికి లక్ష చొప్పున మరమ్మతులకు మంజూరు చేసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వరదలు, పార్లమెంట్ ఎన్నికల కారణంగా మసీదుల నిర్వహణ నిధులు ఆలస్యం జరిగిందని, పెద్దలు చెప్పినట్లుగా ఇక నుంచి ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ ముందుగానే మసీదుల నిర్వహణ నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం చంద్రబాబు సమయంలో ఇప్పుడున్న షాదీఖానా స్థలంలో ఫైర్ స్టేషన్ ఉండేదని, ముస్లీం సోదరులు షాదీఖానా అడిగితే ఇక్కడ ఏర్పాటు చేశామని అన్నారు. షాదీఖానా నిర్వహణ బాగా లేదని, షాదీఖానా నిర్వహణ కోసం మరో 50 లక్షలు మంజూరు చేస్తామని, కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి పకడ్బందీగా షాదీ ఖానాను తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఖమ్మం నగరం అన్ని వైపులా ఖబరస్థాన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న హిందువులు, ముస్లిం, క్రిస్టియన్ మొదలగు అన్ని వర్గాల వారు అన్నదమ్ముళ్ల కలిసి ఉండే చరిత్ర ఉందని, దానిని కొనసాగించాలని మంత్రి తెలిపారు. మన రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలను చేర్పించి వారు చదువుకునే ఏర్పాట్లు చేయాలని, విద్యతోనే మన కుటుంబాలు బాగుపడతాయని, మనకు ఎన్ని కష్టాలు ఉన్నా పిల్లల చదువు ఆపవద్దని అన్నారు. ప్రభుత్వం ఇటీవలే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాన్ని ప్రారంభించిందని, అన్ని కులాలు, వర్గాల వారు ఒకే చోట చదువు కునే ఏర్పాటు చేస్తున్నామని, దాదాపు 300 కోట్లు ఖర్చు చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా కష్టపడే కలెక్టర్ మనకు ఉన్నారని, ముస్లిం కమ్యూనిటీకి ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లాలని సూచించారు. శక్తి మేరకు కలెక్టర్ పూర్తి చేస్తారని, కానీ పక్షంలో ప్రభుత్వం తరపున ఆ పనులు పూర్తయ్యే విధంగా తాను చర్యలు తీసుకుంటానని అన్నారు. మంజూరైన షాదీఖానా నిర్మాణానికి అనువైన స్థలాన్ని పెద్దలందరూ కూర్చుని సూచించాలని, అందరికీ సౌకర్యం ఉండే విధంగా స్థలం చూపిస్తే అక్కడ షాదిఖానా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మంత్రి సూచనల మేరకు నెలన్నర క్రితమే ఈ కార్యక్రమం జరగాలని, వరదలు, ఇతర సమస్యల కారణంగా కొంత ఆలస్యం జరిగిందని అన్నారు. 63 మసీదుల నిర్వహణ కోసం లక్ష రూపాయల చొప్పున నిధులను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో వజూఖాన, కరెంట్, లైట్, ఫ్యాన్ వంటి సదుపాయాలు, నమాజ్ చదివే వారికి అవసరమైన పూర్తి సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ కు నలుదిక్కులా నాలుగు చోట్ల ఖబరస్థాన్ లు ఏర్పాటుకు స్థలం గుర్తించామన్నారు. నెల రోజుల వ్యవధిలో స్థలాలను అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఈద్ గా కోసం ఒక స్థలం చూశామని, వచ్చే ఈద్ వరకు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మంత్రి స్వయంగా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఇంచార్జ్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, కార్పొరేటర్ లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మస్జిద్ కమిటీ సభ్యులు, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

- **పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు**

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్ల పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

# అబ్జర్వేషన్ హోమ్‌ను తీర్చిదిద్దుతాం

- **పిల్లలకు శిక్షణ ఇప్పిస్తాం: సీతక్క**

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** సైదాబాద్ లోని స్పెషల్ అబ్జర్వేషన్ హోమ్‌ను మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇక్కడ 72 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడ బాల నేరస్తులుగా వచ్చినవారిలో పరివర్తన తీసుకొస్తున్నామన్నారు. ఇది శిక్ష కాలం కాదు శిక్షణ కాలమని ఆమె వ్యాఖ్యానించారు. మన ప్రభుత్వ అబ్జర్వేషన్ ఉన్నంతవరకు వాళ్ళలో మంచి పరివర్తన రావాలని, వాళ్లకి కావాల్సిన ఎడ్యుకేషన్, వృత్తిపరమైన కోర్సులను నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. టాటా టెక్నికల్ సపోర్ట్‌తో సాంకేతిక పరిజ్ఞానం నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. విలు విద్యలో నేషనల్ గేమ్స్ వరకు రాణిస్తున్నారని, ఇంకా అవకాశాలు కల్పించి యోగ్యులుగా తీర్చిదిద్దుతామన్నారు. తెలిసి తెలియని వయసులో తప్పులు చేసి ఉంటారని, వాళ్ల పరివర్తన తెచ్చేందుకు మహిళ సంక్షేమ శాఖ నుంచి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇక్కడ అవసరాలను సమీక్షించుకొని విద్యార్థుల కోరిన అన్ని వసతులను కల్పిస్తామని, తొందరలో వారిని సత్ప్రవర్తన తీసుకొచ్చి ఇంటికి పంపిస్తామన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రి అనే భరోసా ఇస్తామని, వారి టాలెంట్ను బయటికి తీసుకొచ్చి ట్రైనింగ్ ఇచ్చి వారి భవిష్యత్తు చక్కగా ఉండేలా తీర్చిదిద్దామన్నారు మంత్రి సీతక్క.

## నేడు బిఆర్ఎస్ పార్టీ కీలక భేటీ

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** ఈ నెల 16న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం జరగనుంది. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ సుందరీకరణపై చర్చించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా హైడ్రా, మూసీ సుందరీకరణ విషయంలో బీఆర్ఎస్ పార్టీ తమ కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉంది. ఇక మూసీ సుందరీకరణ పేరిట వేల కోట్లు దొబ్బేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిప్పులు చెరుగుతున్న విషయం తెలిసిందే. ఢిల్లీకి మూటలు పంపేందుకు మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలను బలి చేస్తారా..? అంటూ రేవంత్ సర్కార్‌ను బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తూనే ఉంది. అంబర్‌పేట, హైదర్షాకోట్, కొత్తపేట వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు పర్యటించి, మూసీ బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా, మూసీ బాధితులు వందల సంఖ్యలో తెలంగాణ భవన్‌కు చేరుకుని తమ గోడును వెల్లబోసుకున్నారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గురుకుల భవనాలకు అదదె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని కేటీఆర్ విమర్శించారు. చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అదదె, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా? రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు. రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి.. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాట మాడుతోంది. ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు మేలు చేయటంలో లేదా? కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్లైనా లేదా? వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## లండన్‌లో తొలిసారి అలయ్ బలయ్

- **హాజరైన ప్రవాస తెలంగాణ వాసులు**

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** హైదరాబాద్ తర్వాత ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా పరాయి గడ్డపై అలాయి బలాయి సాంస్కృతికి నాంది పలికారు. ప్రతి దేశంలో ఇప్పుడు ఎన్నో కుల సంఘాలు మత సంఘాలు రాష్ట్ర సంఘాలు, జిల్లా సంఘాలు ఇలా తెలుగు వారందరూ ఏదో ఒక సంస్థ ద్వారా సంఘాల ద్వారా విడిపోయి ఉన్నారు అందరిని కులాలకు మతాలకు అతీతంగా అందరిని ఒక వేదికపై తీసుకువచ్చి తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరు అన్నదమ్ములు వాళ్ళు కలిసి ఉండాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ సందర్భంగా సీక్క చంద్ర శేకర్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యూకే నలుముల నుండి వచ్చిన మిత్రులు వివిధ రాజకీయ పార్టీలకు, సంస్థలకు చెందిన ప్రముఖులు మరియు డాక్టర్స్, ఇంజనీర్స్ వివిధ వ్యాపారాలకు సంబంధించిన వ్యాపారవేత్తలు అందరూ ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఈ యొక్క ఆలయబలై ప్రతి సంవత్సరం ఇంకా అంగరంగ వైభవంగా చేసుకోవాలని కొనియాడారు. వివిధ తెలంగాణ రుచికరమైన వంటలు ఈ కార్యక్రమం లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొదటిగా అలయ్ బలై కండువా కప్పి ప్రారంభించడం జరిగింది, యూకె లో 20 సంవత్సరాల ఆయన సందర్భంగా కూడా ఒక మంచి తటస్థ వేదిక నాంది పలకడం కూడా ఎంతో ఆనంద దాయకం అన్ని అలై బలై సభ్యులు కొనియాడారు.. ఎన్నో సంవత్సరాలుగా ఉంటూ కూడా ఎంతో మంది మిత్రులను కలిసిన సందర్భాలు తక్కువ , దశాబ్ కిందటి మిత్రులను కూడా ఈ వేదిక ద్వారా కలుసుకోవడం అలాగే ఎటువంటి జెండా, అజెండా ఈ కార్యక్రమానికి లేదని ఇది కేవలం స్నేహపూర్వక కలయికనే మరియు జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకొని అందరూ అలైబలే చెప్పుకొని తారతమ్యాలను మరచి ఎంతో ఆనందంగా ఈ కార్యక్రమం చేసుకున్నారని ఈ సందర్భంగా సభ్యులు అతిథులు కొనియాడారు.

## కలసి ముందుకు వెళ్లండి

- **మెదక్ నేతలతో పిసిసి చీఫ్ మహేశ్**

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** నియోజకవర్గ ఇంచార్జిలు భేషజాలకు పోకుండా సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. గాంధీభవన్ లో మెదక్ ఉమ్మడి జిల్లా నాయకుల సమావేశంలో పీసీసీ చీఫ్ మాట్లాడారు. పార్టీలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక చేశారు. స్థానిక సంస్థల, ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోని, కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ స్కీంలను జనాల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రౌండ్‌లెవల్‌లో పార్టీ కోసం నాయకులంతా మరింత గట్టిగా పనిచేయాల న్నారు. నియోజకవర్గ ఇంచార్జిలు అందరినీ కలుపుకొని పోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు.

## క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దేందుకే సీఎం కప్

- తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 15 (మనంప్రతినిధి) :** విద్యార్థుల, యువత దృష్టిని క్రీడల వైపు మళ్లించి క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ మంగళవారం జిల్లాకు చేరుకుంది. ఈ క్రీడాజ్యోతి ర్యాలీకి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ మరియు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కొత్తగూడెం చలమల శ్రీనివాసరావు మెమోరియల్ పార్కు వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం జండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు మరియు యువత దృష్టి క్రీడలపై తీసుకువెళ్లి క్రీడా తెలంగాణ గా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ లక్ష్యం అన్నారు. జిల్లాలో క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న ఇండోర్ స్టేడియం పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ కి సంబంధించి అనువైన స్థలాన్ని సూచిస్తే క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో క్రీడా మైదానం రూపొందించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సీఎం కప్ ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తారన్నారు. ఈ సీఎం కప్ అనంతరం సుమారు 500 మంది క్రీడాకారులు బయటకు వస్తారని, వారందరికీ అకాడమీలో శిక్షణ ఇచ్చి రాబోయే కాలంలో ఒలంపిక్స్ క్రీడలలో పథకాలు సాధించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికోరిక అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన రాష్ట్రానికి, మన జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు.జిల్లాలో ఏ మూల చూసిన మంచి అథ్లెటిక్స్ ఉన్నారు అని అన్నారు. ఒకవైపు ఇల్లందు మరియు భద్రాచలం పవర్ లిఫ్టింగ్ కు హబ్ లా ఉన్నాయన్నారు. మన జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా మంచి రోడ్లు ఉన్నాయని జిల్లాలోని విద్యార్థులు మరియు యువత సైక్లింగ్ పై కూడా దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా ఫుట్బాల్, వాలీబాల్, హాకీ తదితర క్రీడల్లో ఇంకా ఎక్కువ ప్రావీణ్యం సంపాదించాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచనలతో రాష్ట్రాన్ని క్రీడా తెలంగాణగా మార్చేందుకు యువతను క్రీడ రంగం వైపు మళ్లించేందుకు, పాఠశాలలో వ్యాయామ విద్యను ఒక ప్రణాళిక బద్ధంగా తీసుకువెళ్తూ గ్రామీణ క్రీడలను వెలికి తీసే విధంగా ఈ సీఎం కప్ ను రూపొందించడం జరిగిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంటేనే క్రీడాకారుల జిల్లా అని, దేశంలో అత్యధికంగా క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి ఉన్నారు అని తెలిపారు. జిల్లాను క్రీడారంగంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత ఒక క్రీడా ఉపాధ్యాయుడిగా తన మీద ఉందని తెలిపారు.ఈ ర్యాలీలో డి.ఎస్.పి రెహమాన్, క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల క్రీడాకారులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు మరియు అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల కళాశాలలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం భారతదేశానికి చిరస్మరణీయమైన సేవలందించారని కొనియాడారు. అతని దర్శకత్వంలో ప్రభుత్వం అధునాతన క్షిపణి కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ 'పీపుల్స్ ప్రెసిడెంట్' అని సంబోధించబడిన అతని జయంతిని విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ కలాం ప్రధాన సహకారాన్ని, ఆయన సాధించిన విజయాలను విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి బీజేపీలో చేరికలు

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ గ్రామం నుండి బిజెపి గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి భాన్య నాయక్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు సమక్షంలో టిడిపి నుండి చిన్న సైదులు, శంకర్, వాసు, గోపీచంద్, అన్వేష్, వెంకటేష్, శేఖర్, సైదులు, రాము, తదితరులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ బీజేపీ లో చేరడం చాలా సంతోషమని బీజేపీ కుటుంబంలోకి స్వాగతం పలుకుతూ ఖమ్మం రూరల్ మండలంలో బీజేపీ సభ్యత్వాలను మునుపెన్నడూ లేని విధంగా చేయాలని అన్నారు. బీజేపీ ని ఒక శక్తిగా ఎదిగేలా చేయాలని, బీజేపీ, మోడీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకోసం ఏర్పాటు చేసిన సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయి కి చేరేలా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా..?

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తాం
- సమస్యలు ఉంటే నేరుగా తనను కలవండి
- నగరంలోని ఫుట్ వేర్ షాప్, ఆటో స్టాండ్ వద్ద ఆగిన కలెక్టర్
- సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్





**ఖమ్మం, అక్టోబర్ 15 (మనం బ్యూరో):** నమస్కారం, బాగున్నారా, నేను మీ జిల్లా కలెక్టర్‌ని, ఎలా నడుస్తున్నది వ్యాపారం, ఇక్కడి నుండి ఎక్కడి వరకు ఆటో నడుపుతారంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆటో డ్రైవర్ లు, ఫుట్ వేర్ యజమాని వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఖమ్మం బస్ స్టాండ్ కు ఆనుకొని షాదీఖాన వెళ్ళే రోడ్డులో ఉన్న ఫుట్ వేర్ షాప్ లోకి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా వెళారు. వ్యాపారం ఎలా నడుస్తున్నది, రోజువారీ సంపాదన, కుటుంబ పోషణ, పిల్లల చదువు నేపథ్యం మొదలగు వివరాలను షాప్ యజమాని సయ్యద్ బిలాల్ పాషా తో మాట్లాడి తెలుసుకున్నారు. వ్యాపార నిమిత్తం చెప్పుల స్టాక్ ఎక్కడి నుండి తెస్తారు, దానికి పెట్టుబడి ఎలా వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముద్ర పథకం ద్వారా తక్కువ వడ్డీతో పెట్టుబడి కోసం రుణాలు పొందవచ్చని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తర్వాత బస్టాండ్ సిగ్నల్ ప్రాంతం మూల మీద ఆగి ఉన్న ఆటో స్టాండ్ వద్దకు వెళ్లి ఆటో డ్రైవర్ లతో మాటాడారు. ఆటో డ్రైవర్ లు రోజుకు ఎంత సంపాదిస్తున్నారు, కుటుంబ పోషణకు సరిపోతున్నాయా, ఆటో సొంతందా, కిరాయికి తెచ్చుకున్నారా వంటి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 3 వేల వరకు ఆటోలు ఉంటాయని, ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆటో అడ్డాలు పెంచాలని, వసతులు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఖమ్మం జిల్లాలో పని చేసే మున్సిపల్ కార్మికులు, పంచాయతీ వర్కర్లకు ఇటీవల ఇన్సూరెన్స్ కల్పించామని, ఆటో డ్రైవర్ లు ప్రతి సంవత్సరం ఆర్.టి.ఓ. దగ్గర రెన్యువల్ చేసే సమయంలో కొంత మొత్తం చెల్లించడానికి ముందుకు వస్తే, ఆటో డ్రైవర్లకు కూడా ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని, దీనిపై త్వరలో జిల్లా స్థాయి ఆటోల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆటో అడ్డాల దగ్గర తాగునీటి సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఆటో డ్రైవర్ల పిల్లల చదువుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ లు మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో చదువు తున్నారని తెలుపగా, గురుకులాలలో, ప్రభుత్వ బడులలో పిల్లలు ఎలా చదువుతున్నారు, టీచర్లు జవాబుదారీ తనంతో ఉన్నారా, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు హాజరవుతున్నారా వంటి వివరాలు కలెక్టర్ ఆరా తీశారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు రెగ్యులర్ గా హాజరు కావాలని, ప్రభుత్వ బడులలో ఏదైనా లోపాలు ఉంటే వెంటనే తెలియజేయాలని వాటిని సవరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పిల్లల చదువులపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యం ఎలా అందుతుంది, ఆటో డ్రైవర్లు వెళ్లినప్పుడు అవసరమైన మందులు ఇచ్చారా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్ లకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తనను కలెక్టరేట్ కు వచ్చి కలవాలని, సమస్యల పరిష్కారానికి వీలైనంతవరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి




**ఖమ్మం, అక్టోబర్ 15(మనం బ్యూరో):** యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జరిగిన ''యంగ్ కమ్యూనిస్ట్ వర్క్‌షాపులో ఆయన పాల్గొని ప్రసంగించారు. నేటి యువత సమాజంలో జరుగుతున్న ప్రతీ విషయాన్ని అధ్యయనం చేస్తూ, అవగాహన చేసుకోవాలని ఆయన కోరారు. తమ తమ వ్యక్తిగత జీవితాలలో ఉన్నత స్థానాలకు చేరుకుంటూనే సమాజంలో జరిగే విషయాల పట్ల నిరంతరం స్పందించాలని తెలిపారు. అవసరమైన సందర్భంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని అన్నారు. రాజకీయ రంగంలో జరుగుతున్న అవినీతిని వ్యతిరేకించాలని కోరారు. సమాజాన్ని, యువతను పక్కదారి పట్టించే మద్యం, గంజాయి, డ్రగ్స్ తదితర వ్యసనాలకు యువత దూరంగా ఉండాలన్నారు. సమాజాన్ని నష్టపర్చే ఈ విషయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్, అభివృద్ధి యువత చేతిలోనే ఉంటుందని తెలిపారు. భారతదేశంలో 15 నుంచి 35 సం.ల మధ్య వయస్కులైన యువత 40 కోట్ల మంది వున్నారని, ఇది దేశానికి విలువైన సంపద అని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఇంత పెద్ద సంఖ్యలో యువత లేదని తెలిపారు. వీరు సరైన మార్గంలో నడిచినప్పుడే దేశం సరైన బాటలో నడుస్తుందని, అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కులం, మతం తదితర భావోద్వేగాల ఆధారంగా ప్రజలను విభజిస్తూ రాజకీయాలను నడిపించే వారిపట్ల యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. అటువంటి రాజకీయ పార్టీలకు దూరంగా ఉండాలని తెలిపారు. అప్పుడు మాత్రమే నిజమైన దేశభక్తులుగా యువత ఉండగలుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. అలా జరగనప్పుడు యువత చెడుమార్గాలు పట్టే అవకాశం ఉంటుందని, అసాంఘిక శక్తులుగా మారే ప్రమాదం కూడా ఉంటుందని అన్నారు. ఇది దేశానికి నష్టదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషీరుద్దీన్, ఎస్.ఎఫ్.ఐ అధ్యక్ష, కార్యదర్శులు పొనుకుల సుధాకర్, తుడుం ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి సమస్యలున్నా నా దృష్టికి తీసుకొని రండి

- మానసిక ఒత్తిడికి గురి కావద్దు
- ఇకపై ప్రతి గురువారం తనను సంప్రదించవచ్చు
- జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 15 (మనం ప్రతినిధి):** ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకరావాలని, మానసిక ఆందోళనలకు గురి కావొద్దని పోలీస్ సిబ్బందికి, అధికారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ మనోధైర్యం కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని పోలీసు శాఖలో గత కొద్ది నెలల కాలంలో ఒక ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు ఆత్మహత్య చేసుకున్న సంగతి పాఠకులకు విధితమే. జిల్లాలోని అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ గత జూన్ 30 న తన పోలీస్ స్టేషన్లో కిందిస్థాయి సిబ్బందితోపాటు, సీఐ తన విధి నిర్వహణలో తనకు సహకరించకుండా, కులం పేరుతో వేధించారని కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన మరువకముందే క్లూస్ టీంలో పనిచేస్తున్న రమణారెడ్డి అనే కానిస్టేబుల్ కుటుంబ కారణాల రీత్యా భద్రాచలం వద్ద గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తాజాగా బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో, గంజాయి తరలించాడనే కారణంగా, సాగర్ అనే కానిస్టేబుల్ పై కేసు నమోదు చేసి సస్పెన్షన్ వేటు విధించారు. ఈ నేపథ్యంలో సాగర్ పై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేసి తాజాగా సాగర్ కు ఏడూళ్ళ బయ్యారం పిఎస్ కు పోస్టింగ్ కూడా ఇచ్చారు. బూర్గంపాడు పోలీస్టేషన్లో మాయమైన గంజాయి తరలింపులో తన ప్రమేయం ఉందని తనపై కేసు నమోదు చేసి, అధికారులు తనను వేధించారని, తనను అన్యాయంగా కేసులో ఇరికించారని, కానిస్టేబుల్ సాగర్ సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాను చికిత్స పొందుతున్న ఆసుపత్రిలో డైయింగ్ డిక్లరేషన్ కూడా ఇచ్చాడు. ఇలా వరుస సంఘటనలతో పోలీస్ శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలో పనిచేస్తున్న సిబ్బంది ఇలా ఆత్మహత్యలకు పాల్పడడం తనను తీవ్రంగా కలిసచి వేసిందని, సిబ్బందికి ఏ సమస్య ఉన్నా తనను నేరుగా సంప్రదించవచ్చని ఆయన దిద్దుబాటు చర్యలు చేపట్టారు. మానసిక ఒత్తిడికి గురి కావద్దు..... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది చిన్న చిన్న కారణాలు, సమస్యలతో మానసిక ఒత్తిడికి గురికావద్దని, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సిబ్బందిని కోరారు. సంఘటనలు తనను కలిచివేసాయి....ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలు తనను ఎంతో కలిచివేసాయని, మనసును బాధ పెట్టాయని, క్షణికావేశానికి లోనయ్యి తమ కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన విధులను నిజాయితీతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తులు, వరదల సమయంలో విధులు,,మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టడం, గంజాయి అక్రమ రవాణాను నివారించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి నడవడికతో ప్రజలకు సేవలు అందిస్తూ బాధ్యతగల పోలీస్ అధికారిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అనంతరం కాన్ఫరెన్స్ ద్వారా కొంతమంది తమ సమస్యలను జిల్లా ఎస్పీకు తెలుపుకున్నారు. వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు.

## అమ్మవారి వస్తువులు ఇప్పించండి



- ఆలయ కమిటీ

**కారేపల్లి , అక్టోబర్ 15 (మనం న్యూస్):** కారేపల్లి గ్రామంలో కొలువై ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారి వస్తువులను ఇప్పించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు పెద్దమ్మతల్లి ఆలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తురక నారాయణ మాట్లాడుతూ పది నెలల నుంచి ఆలయ నిర్వహణ బాధ్యత తీసుకున్నామని కష్టనష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా గ్రామస్తులు, ప్రజలందరి సహకారంతో అమ్మవారి సేవ చేస్తున్నామన్నారు. గతంలో ఆలయ బాధ్యులుగా మండేపూడి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మండెపూడి రాణి ఉన్న సమయంలో అమ్మవారికి భక్తులు అనేక రకాలుగా వస్తువులను విరాళంగా అందజేశారన్నారు. ఆలయాన్ని 10 నెలల క్రితం నిర్వహణ బాధ్యత చేపట్టిన తరువాత అనేకసార్లు అమ్మవారి వస్తువులు ఇవ్వాలని కోరినా వారు స్పందించలేదన్నారు. ఈ విషయాన్ని సుమారు 4 నెలల క్రితం కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆలయ మాజీ బాధ్యులు మండేపూడి శ్రీనివాసరావు అమ్మవారి వస్తువులను ఆలయానికి ఇవ్వాలని లేని పక్షంలో పోలీస్ శాఖ జోక్యం చేసుకొని అమ్మవారి వస్తువులు, ఇతర సామాగ్రి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తురక కోటేశ్వరరావు, తురక రాంబాబు, పేర్ని వెంకటేశ్వర్లు, తురక సాంబయ్య, పాశం నాగేశ్వరరావు, కేతిమాల శ్రీను, మైపా నరసింహ, పోతు నరసయ్య, తురక రవి, తురక రాజు, పెద్దమ్మ సందీప్, కొండ అఖిల్, పందుల శంకర్, గంగర బోయిన విక్రమ్, ఉడతల సారంగపాణి, బోళ్ళ కొమరయ్య, రావూరి యాకయ్య, సూరపురెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**కురవి, అక్టోబర్ 15 (మనం న్యూస్):** దసరా సెలవులు ముగించుకొని పిల్లలు హాస్టళ్లకు వచ్చేవేళయింది హాస్టల్ గదులు తరగతి గదులు స్నానపు గదులు టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచాలని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు ఆశ్రమ హై స్కూల్ ప్రిన్సిపాల్ ను మహబూబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏకలవ్య మోడల్ స్కూల్‌ను, ఆశ్రమ పాఠశాల తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవులు ముగించుకొని పిల్లలు హాస్టళ్లకు వచ్చే టైం అయింది విద్యార్థులు ఉండే హాస్టల్ గదుల్లో క్రిమికీటకాలు లేకుండా స్ప్రే మందు చేయాలని సూచించారు.

### బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి వైద్యులకు స్టాఫ్ నర్స్ లకు పలు సూచనలు చేశారు. సీజన్లో వచ్చే వ్యాధులకు సంబంధించిన మందులు స్కార్పియన్ బైట్ మెడిసిన్. స్నేక్ బైట్ మెడిసిన్. రాబిస్ వ్యాక్సిన్లు ముందు జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. వీటితోపాటు సీజనల్ వ్యాధుల మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ కాన్పులు (నార్మల్ డెలివరీ)లు ఎక్కువ శాతం చేయాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషంటు, వివరాలు నమోదు చేయాలన్నారు. వీటితోపాటు గ్రామాల్లో జ్వరం సర్వే నిర్వహించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ఆశాలు ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

### గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించాలి

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిలలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. గ్రామాల్లో హెల్త్ ప్రోగ్రాములు నిర్వహించి ఆరోగ్యం పరిశుభ్రత పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి టీచర్లు ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ గర్భిణీ స్త్రీల పౌష్టికాహారం పై శ్రద్ధ చూపాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లతో పాటు ఆశాలు ఏఎన్ఎం లు కూడా గ్రామాల్లో పర్యటించి గర్భిణీ స్త్రీల పట్ల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని ప్రత్యేక అధికారులు (స్పెషల్ ఆఫీసర్స్) ప్రతిరోజు పాఠశాలలు వసతి గృహాలు అంగన్వాడి స్కూల్ లను తనిఖీ చేసి పిల్లల పట్ల శ్రద్ధ తీసుకునేందుకు తగు సూచనలు చేయాలని ఆదేశించారు. విద్యా, వైద్యం, శానిటేషన్, ఆరోగ్యం, తదితర సౌకర్యాలపై ప్రతిరోజు నివేదికలు అందజేయాలన్నారు.

# సన్న వడ్లు, దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలి

- జనవరి ఒకటి నుండి రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ
- సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ : కలెక్టర్ నారాయణరెడ్డి



**నల్లగొండ,అక్టోబర్ 15(మనం ప్రతినిధి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నవడ్లు ,దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సి .నారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. రైతులు సైతం సన్న వడ్లు, దొడ్డు వడ్లను వేరు వేరుగా కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని కోరారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి చౌక ధర దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు ఇది వరకే ప్రకటించిందని, అందువల్ల సన్న వడ్లను ప్రత్యేకంగా కొనుగోలు చేస్తే సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని, దీనివల్ల రైతులకు, కార్డుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రత్యేకించి రైతులకు లాభం చేకూర్చేందుకు సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను సైతం ప్రకటించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ వానాకాలం పండించిన గ్రేడ్-ఏ ధాన్యానికి 2320/ రూపాయలు, సాధారణ రకానికి 2300/- రూపాయలు క్వింటాలకు మద్దతు ధరను ప్రభుత్వం ఇస్తున్నదని, సనధాన్యానికి మరో 500 రూపాయల బొనుస్ ను అదనంగా ఇస్తున్నదని తెలిపారు. అందువల్ల ఎట్టి పరిస్థితులలో దొడ్డు ధాన్యాన్ని సన్నధాన్యాన్ని మిక్స్ చేయవద్దని చెప్పారు .సనాధాన్యంలో సైతం వెరైటీ వారిగా రైస్ మిల్లులకు పంపించి సన్నబియ్యాన్ని పొందినట్లయితే సన్న బియ్యం తినే అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. రైతులు ప్రైవేటు మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఇంకా నెలరోజుల పాటు వర్షాలు వచ్చేందుకు అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఎప్పుడు కొన్న ధాన్యం అప్పుడే మిల్లులకు పంపించే విధంగా లారీలు ,హమాలీలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్ని సిద్ధంగా ఉంచాలని అన్నారు.తేమ శాతం 17 కన్నాతక్కువ ఉన్న వాటిని అదే రోజు సాయంత్రంలోగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ,కొనుగోలు చేసిన ధాన్యానికి తక్షణమే చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో తిప్పర్తి ధాన్యం కొనుగోలు సెంటర్ కు ప్రత్యేక స్థానం ఉందని, గతంలో సైతం పెద్ద ఎత్తున ఇక్కడి నుండి ధాన్యం కొన్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేస్తున్నామని, గతం కంటే 100 కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామం నుండి దాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,తదితరులు మాట్లాడారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ ,పి ఏ సి ఎస్ చైర్మన్ సంపత్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి రామి రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిసిఒ ,ఇతర అధికారులు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం



**మర్రిగూడ,అక్టోబర్ 15(మనం న్యూస్) :** ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన కోండూరు ఫీల్డ్ అసిస్టెంట్ జరుపుల బిచ్య నాయక్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు కోడాల ఆల్వాల్ రెడ్డి పరామర్శించి 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదులు, ఈద కృష్ణ, ప్రదీప్ రెడ్డీ, శ్రీశైలం, సురేష్, కొండల్, మంగ్త, బాలు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల బంద్

- 2వ రోజుకు చేరిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్



**హుజూర్ నగర్, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించక పోవడంతో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు బందు పాటించాయి. మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని ప్రియదర్శిని కళా శాల రెండవ రోజు బంద్ పాటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభు త్వం ఇవ్వాల్సిన ఆర్టిఎఫ్ చెల్లించకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారిందన్నారు. సంపూర్ణ బంద్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సహకరించాలని ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ మట్టపల్లి రవీందర్, సిహెచ్ బాలు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## వ్యాధి నివారణ టీకాల పంపిణీ



**గుండాల, అక్టోబర్ 15(మనం న్యూస్) :** మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో మంగళవారం రోజున పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 150 పశువులకు ఉచితంగా గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలను ఇవ్వడం జరిగిందని పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సకాలంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని దీనిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుద్దాల గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ యాకూబ్, వి ఏ ప్రవీణ్ ,గోపాలమిత్రులు గోవింద్ ,కిష్టయ్య,నరేష్ ,శ్రీను, శేఖర్ , సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే




**భువనగిరి,అక్టోబర్ 15(మనం న్యూస్) :** వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అన్నారు. అలాగే జిల్లాలో, 369 కొనుగోలు సెంటర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందులో 322దొడ్డు రకం,47 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రేడ్.ఏ ధాన్యానికి క్వింటాకు 2320 మద్దతు ధర, సాధారణ రకానికి 2300 రూపాయలు గా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. రైతులు శుభ్ర పరిచిన ధాన్యాన్ని సెంటర్లకు తీసుకొని రావాలని అన్నారు. ధాన్యం కొన్న మూడు రోజులలోనే రైతులకు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు. ఈ రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఐకేపి సెంటర్లలో రైతులకు త్రాగునీరు, కూర్చోవడానికి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. ఐకేపి సెంటర్లలో రైతులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఐకేపి సెంటర్ లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ధాన్యం బస్తాలపై నెంబర్ ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకాల, సన్న రకాల సెంటర్ లను ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు.ఈ రెండు రకాల ధాన్యం తరలింపుకు వేరు వేరుగా రవాణా సౌకర్యం కలదు కల్పించాలని, ధాన్యం తేమ కొలిచే యంత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ. 500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ టోల్ ఫ్రీ నెంబర్ 7995120554 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని, సంబంధిత అధికారులు ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, డీసీఎస్ఓ వనజాత, డీఎం సిఎస్ జగదీష్ కుమార్, డి పి మ్ సునీల్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



- తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న

**చండూరు,అక్టోబర్ 15 (మనం న్యూస్) :** అక్టోబర్ 18న బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు నల్లగొండజిల్లా నుండి కల్లు గీత కార్మికులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండవెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాడి 10 సంవత్సరంలు పూర్తి అవుతున్న ప్రభుత్వాలు మారిన కల్లు గీత కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కరించ లేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించకపోవడం కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు లేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.వృత్తి రక్షణ కోసం. గీత కార్మికుల యువత ఉపాధి అవకాశాలు మెరుగు కోసం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గీత కార్మికులందరికీ మోటర్ బైక్ లు ఇవ్వాలని. గీత కార్మికులు సహజ మరణం పొందిన ఎక్స్‌గ్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని. ప్రతి గీత కార్మికుల కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలనిఆయన అన్నారు.ఎక్స్‌గ్రేషియా పదిలక్షలకు పెంచాలని 18 డిమాండ్లతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు జిల్లా నుండి అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, కెవిపిఎస్ జిల్లా నాయకులు రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెనగోనికిరణ్, బొమ్మర గోని కిరణ్, ఖమ్మంపాటి యాదయ్య, బొమ్మర గోని కృష్ణయ్య, బిక్షం, చేనగొని పెంటయ్య, బోయపల్లి రోశయ్య, అంజయ్య, శ్రీను, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# లతీఫ్ షా ఉర్సు ఉత్సవాలు జరిపే హక్కు మాకే ఉంది

- 400ల సంవత్సరాలుగా మా వంశస్థులు ఉత్సవాలు జరుపుతున్నారు
- గిట్టని వారు మాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు
- విలేకరుల సమావేశంలో లతీఫ్ షా దర్గా ముతవల్లిలు



**నల్లగొండ,అక్టోబర్ 15 (మనం న్యూస్) :** నల్లగొండ పట్టణంలోని లతీఫ్ షా ఉర్సు ఉత్సవాలను జరిపే హక్కు తమకే ఉందని సయ్యద్ హజరత్ లతీఫుల్లాషా దర్గా ముతవల్లిలు సల్మాన్ ఖాద్రి, సమీవుల్లా ఖాద్రి లు తెలిపారు. మంగళవారం వారు దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సంవత్సరం ఉర్సు ఉత్సవాలను వకుబోర్డ్ ఆ ధ్వర్యంలో చేస్తామంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కెరలు కొడుతున్నాయని అన్నారు.బోర్డు ఇప్పటివరకు తమకు ఎలాంటి ప్రకటన పంపలేదని నోటీసులు కూడా జారీ చేయలేదని అన్నారు. గత 400 సంవత్సరాల నుండి తమ పూర్వికులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. తమ వంశం ఆధ్వర్యంలో నిర్వహించే ఉరుసు ఉత్సవాలకు మంచి ఆదరణ ఇప్పటివరకు లభించిందని అన్నారు. తమను భయపెట్టడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా తమ ఆధ్వర్యంలో ఉరుసు ఉత్సవాలను నిర్వహించడానికి పోస్టర్లు ముదిరించినామని అన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని అన్నారు. భక్తులంతా కూడా ముతవల్లిలా ఆధ్వర్యంలోనే ఉర్సు ఉత్సవాలు జరగాలని కోరుకుంటున్నారు.కానీ బోర్డు ఆధ్వర్యంలో ఉత్సవాలు జరగాలని కోరుకోవడం లేదని అన్నారు.విలేకరుల సమావేశంలో దర్గా మూత వల్లీలు రషీద్ సాబ్,ఒబేదుల్లా ఖాద్రి లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఓటర్ నమోదు అవగాహన




**నేరేడుచర్ల,అక్టోబర్ 15(మనం న్యూస్) :** నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక త్వరలో జరగనుందని పి ఆర్ టి యు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ఓటు వేసి గెలిపించాలని పి ఆర్ టి యు నేరేడుచర్ల అధ్యక్షులు ఎడవెల్లి సత్యానారాయణ రెడ్డి కోరారు.నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులకు ఓటర్ నమోదు కార్యక్రమం పై అవగాహన కల్పించారు. మాజీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిఆర్టియు అభ్యర్థి శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులందరినీ యూనియన్లకు అతీతంగా మద్దతు పలకాలని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలి అంటే పి ఆర్ టి యు అభ్యర్థి విజయానికి అందరూ సహకరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బట్టు మధు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి ,కట్టా శ్రీనివాస్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి మాతాంగి సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్, రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న ,జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ ,జిల్లా కార్యదర్శి పోలిశెట్టి శ్రీధర్, పి ఆర్ టి ఓ సీనియర్ నాయకులు కొనతం వెంకట్ రెడ్డి ,మూలగుండ్ల వెంకట్ రెడ్డి, పి వీరబాబు, జానకి ,రాములు, బాలు ,ఎన్ శ్రీనివాస్ ,బికోజి యాదగిరి ,బి.కృష్ణారెడ్డి ,ఎం భానుమతి, ఎం నాగమణి, మొదలగు వారు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం అబ్దుల్ కలాం



**నేరేడుచర్ల,అక్టోబర్ 15(మనం న్యూస్) :** భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని నేరేడుచర్ల హై స్కూల్ హెడ్మాస్టర్ బట్టు మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ హరివిల్లు అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత విద్యార్థులకు సూచించారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .భారత రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా భారత రక్షణ రంగానికి మిస్సైల్స్ ఆవిష్కరణలలో భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అని భారతీయ యువతను తన ప్రసంగాలతో ప్రభావితం చేసిన గొప్ప మేధావి అబ్దుల్ కలాం అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు, ఏం సైదులు రషీద్ ,శౌరి, వెంకటేశ్వరావు, జానకి రాములు, నరసింహారావు, మాధవి ,అన్నపూర్ణ, నాగమణి, బికోజి రామ్మూర్తి, బాలు, శ్రీనివాస్ రెడ్డి , యాదగిరి శ్రీనివాసరావు, విజయలక్ష్మి ,నాగేష్ ,సరస్వతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం




**నకిరేకల్,అక్టోబర్ 15(మనం న్యూస్) :** నకిరేకల్ మండలం చందుపట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మలిగిరెడ్డి రంగారెడ్డి ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇటీవలే అనారోగ్యంతో మరణించిన నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన అయిటిపాముల ధనలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చెర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, యేసుపాదం,గాదగోని కొండయ్య,నకిరేకంటి నరేందర్,నర్సింగ్ వెంకటేశం,దిగ్గోజు వెంకటాచారి,సత్యనారాయణ,వెంకట్ నారాయణ, సైదులు, శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పిజి కళాశాలల ఆధ్వర్యంలో ర్యాలీ



**భువనగిరి, అక్టోబర్ 15(మనం న్యూస్) :** గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో వున్న ఫీజు రియంబర్స్ మెంట్ మరియు స్కాలర్ షిప్ లను తెలంగాణ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలనుండి విడుదల చేయకపోవటంతో లెక్చరర్స్ వేతనాలు, కళాశాల భవనం అద్దె, పవర్ బిల్, ప్రాపర్టీ టాక్స్ మరియు ఇతర ఖర్చుల వల్ల కళాశాలల నిర్వహణ భారంగా మారటం వల్ల నిర్వహిస్తున్న నిరవధిక కళాశాలల బంద్ లో భాగంగా రెండవ రోజు వివిధ కళాశాలల యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం భువనగిరి పట్టణంలో ర్యాలీ గా వెళ్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు చిక్కా ప్రభాకర్ గౌడ్, సింగనబోయిన మల్లేశం, దరిపల్లి నవీన్ కుమార్, దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఏ మణిపాల్ రెడ్డిలు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం తరపున రావలిసిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని లేనియెడల ఈ బంద్ ను ఇలాగే కొనసాగిస్తామని తెలియజేసారు. ఇందులో అధ్యాపక బృందం కర్తాల శ్రీనివాస్, జి.ఎల్లేష్, కె.రమేష్, సంతోష్, జె వెంకన్న, నవీన్, బాలేశ్వర్, వెంకటరమణ, నల్ల మాస రాజు, శ్రవణ్ కుమార్ రెడ్డి, ఫుల్ చందు, దీపిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 15 (మనం న్యూస్) :** జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ కొరటికల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. 9వ, 10వ, తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మ ధ్యాహ్న భోజన బియ్యం నిల్వల రికార్డ్ లను తనిఖీ చేసి మ ధ్యాహ్నం భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. తద నంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థు లకు నాణ్యమైన విద్య అందించి వారి భవిష్యత్ కు పునాది వేయాలని,విద్యార్థుల సంఖ్య పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉంటనే విద్యా వ్యవస్థ ఉంటది అని అన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎం వెంకన్న, ఉపాధ్యాయులు రవి, శ్రీనివాసచారి, అనురాధ, వెంకటేశంలు పాల్గొన్నారు.

## అందుకే అతన్ని ఆసీస్ సిరీస్‌కు వద్దనుకుంటున్నాం




స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమి గురించి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. షమి మోకాలికి వాపు వచ్చిందని, ఈ నేపథ్యంలో అతన్ని ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయడం కష్టమని రోహిత్ పేర్కొన్నాడు. అయితే రెండు వారాలకు ముందు తన మోకాలికి గాయమని వచ్చిన వార్తల పై షమి మండిపడ్డాడు. నిరాధార మైన పుకార్లను ఎందుకు ప్రచారం చేస్తున్నారని అన్నాడు. ఆస్ట్రేలియాతో జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నుంచి తప్పుకుంటున్నట్లు తాను గానీ, బీసీసీఐ గానీ చెప్పలేదని, అయినప్పటికీ ఎందుకు ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్నారని షమి సీరియస్ అయ్యాడు. అయితే తాజా గా షమి మోకాలికి వాపు వచ్చిందని, దాంతో చికిత్స తిరిగి ప్రారంభించాల్సి వస్తుందని రోహిత్ శర్మ పేర్కొనడం గమ నార్హం. ప్రస్తుతం షమి ఎన్సీఏలో ఉన్నాడని రోహిత్ చెప్పాడు. ''ఆస్ట్రేలియా సిరీస్‌కు మహ్మద్ షమిని ఎంపిక చేయడం కఠినమైన నిర్ణయం. అతని మోకాలికి వాపు వచ్చింది. ఇది అతన్ని మరోసారి వెనక్కి వెళ్లేలా చేసింది. అతను తిరిగి చికిత్స ప్రారంభించాల్సి వచ్చింది. షమి ఎన్సీఏలో ఉన్నాడు. ఇలాంటి పరిస్థితిలో అతన్ని ఆస్ట్రేలియాకు తీసుకోని వెళ్లాలని అనుకోవట్లేదు. దీని గురించి ఆలోచి స్తున్నాం'' అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు. కాగా, 2023 వన్డే వరల్ కప్ అనంతరం చీలమండల గాయంతో షమి జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. పెయిన్ కిల్లర్స్ వాడుతూ వన్డే ప్రపంచకప్ ఆడిన షమి తర్వాత శస్త్రచికిత్స చేయించు కున్నాడు. అనంతరం ఎన్సీఏలో పునరాగమనం కోసం ప్రయత్నిస్తున్నాడు. దాదాపు పూర్తి ఫిట్నెస్ సాధించానని షమి ఇటీవల కూడా పేర్కొన్నాడు. ప్రత్యర్థితో, ఫార్మాట్‌తో సంబంధం లేకుండా రంజీ ట్రోఫీలో అయినా తిరిగి పోటీ క్రికెట్ ఆడతానని స్పష్టం చేశాడు.

అయితే షమి మోకాలి వాపు వచ్చిందని, దాంతో కనీసం ఆరు నుంచి ఎనిమిది వారాల పాటు ఆటకు దూరం కాను న్నాడని, ఆస్ట్రేలియా పర్యటనకు కూడా షమి అందుబాటులో ఉండనని ఇటీవల జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. దీనిపై మహ్మద్ షమి సోషల్ మీడియా వేదికగా స్పందిం చాడు. ఈ వార్తలు అవాస్తవమని, ఫేక్ న్యూస్ ప్రచారం చేయొద్దని కోరాడు. నవంబర్ 22 నుంచి భారత్-ఆస్ట్రేలియా అయిదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది.

# టీమిండియా ప్రాక్టీస్ సెషన్ రద్దు

భారత్ వర్సెస్ న్యూజిలాండ్ టెస్టు సిరీస్‌కు రంగం సిద్ధమైంది. మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా నేటి నుంచి బెంగళూరు వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ అర్హతకు అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది.

### ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ అగ్రస్థానంలో ఉంది.

మరోవైపు శ్రీలంక పర్యటనలో ఘోరపరాజయం చవి చూసిన న్యూజి లాండ్ ఈ సిరీస్‌ను అయినా దక్కించుకోవాలని పట్టుదలతో సన్నద్ధమ వుతోంది. భారత గడ్డపై ఇప్పటివరకు న్యూజిలాండ్ ఒక్కసారి కూడా వన్డే, టెస్టు సిరీస్ గెలవలేదు. మొత్తంగా ఇప్పటివరకు ఇరు జట్లు 62 టెస్టుల్లో తలపడగా భారత్ 22, న్యూజిలాండ్ 13 గెలిచాయి. 27 టెస్టులు డ్రాగా ముగిశాయి. అయితే బెంగళూరు టెస్టుకు వరుణుడు ఆటంకం కలిగించేలా ఉన్నాడు.

మంగళవారం బెంగళూరులో భారీ వర్షం కురుస్తోంది. ఈ కారణంగా టీమిండియా ప్రాక్టీస్ సెషన్ రద్దయింది. వాస్తవానికి మంగళవారం ఉదయం 9.30 గంటలకు భారత్ ప్రాక్టీస్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే వర్షం పడటంతో ప్రాక్టీస్‌ను గంటపాటు వాయిదా వేశారు. అప్పటికీ తగ్గుముఖం పట్టకపోవడంతో ప్రాక్టీస్ సెషన్‌ను పూర్తిగా రద్దు చేశారు. న్యూజిలాండ్ ప్రాక్టీస్ సెషన్ మధ్యాహ్నం 1.30 గంటలకు మొదలుకానుంది. అయితే వరుణుడు ప్రతాపం చూస్తుంటే కివీస్ సాధన కూడా అనుమానమే అన్నట్లుగా అనిపిస్తోంది. అసలు తొలి టెస్టు సజావుగా సాగడం అనుమానమే. వారం రోజుల పాటు వర్షం పడే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ




తెలిపింది. ఆటలో తొలి రోజు, రెండో రోజు 70 %, 90 % వరుసగా వర్షం కురిసే సూచనలు ఉన్నాయి. శుక్రవారం మినహా మిగిలిన అన్ని రోజులు వర్షం పడే అవకాశం ఉంది. ఇప్పటికే బెంగళూరుతో పాటు కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. సోమవారం రాత్రి కూడా వర్షం కురిసింది. అయితే చిన్నస్వామి స్టేడియంలో అత్యాధునిక డ్రైనేజి వ్యవస్థ కలదు. వరుణుడు కాస్త కరుణించినా మ్యాచ్‌ను నిర్వహించేలా ప్రయత్నించాలని మైదాన సిబ్బంది సిద్ధంగా ఉంది.

# న్యూజిలాండ్‌కు బిగ్ షాక్.. మరో ప్లేయర్ దూరం





బంగ్లాదేశ్‌ను టెస్టు, టీ20 ఫార్మాట్‌లో క్లీన్‌స్వీప్ చేసిన భారత్.. స్వదేశంలో మరో టెస్టు సిరీస్కు సిద్ధమైంది. బుధవారం నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. బెంగళూరు వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. వరల్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది.

ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ అగ్రస్థానంలో ఉంది. మరోవైపు శ్రీలంక పర్యటనలో ఘోరపరాజయం చవి చూసిన న్యూజిలాండ్ ఈ సిరీస్‌ను అయినా దక్కించుకోవాలని పట్టుదలతో సన్నద్ధమవుతోంది. అయితే సిరీస్ ప్రారంభానికి ముందు కివీస్‌కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే గాయం కారణంగా కేన్ విలియమ్సన్ తొలి టెస్టుకు దూరమవ్వగా, ఫాస్ట్ బౌలర్ బెన్ సియర్స్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. మెకాలి గాయం కారణంగా టెస్టు సిరీస్ మొత్తానికి సియర్స్ అందుబాటులో ఉండట్లేదని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు తెలిపింది.

బెన్ సియర్స్ స్థానంలో అన్‌క్యాప్డ్ ప్లేయర్ జాకబ్ డఫీని ఎంపిక చేసినట్లు కివీస్ బోర్డు వెల్లడించింది. శ్రీలంక పర్యటనలో బెన్ సియర్స్ మోకాలి నొప్పితో బాధపడ్డాడు. అయితే గత వారంలో న్యూజిలాండ్‌లో స్కాన్ చేయించుకోగా, తాజాగా గాయం తీవ్రత అధికంగా ఉన్నట్లు తెలి సింది. దీంతో సియర్స్ స్థానంలో జాకబ్‌ను తీసుకుంది. న్యూజిలాండ్ తరఫున జాకబ్ ఆరు వన్డేలు, 14 టీ20లు ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 269 వికెట్లు పడగొట్టాడు. కాగా, బెన్ సీయర్స్ ఒక్క టెస్టు, 17 టీ20లు ఆడాడు. ఏకైక టెస్టులో 5 వికెట్లు, టీ20ల్లో 19 వికెట్లు తీశాడు.

న్యూజిలాండ్ జట్టు: టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లండెల్, మైకేల్ బ్రేస్వెల్ (తొలి టెస్టుకు మాత్రమే), మార్క్ చాప్మన్, డెవాన్ కాన్వే, మ్యాట్ హెన్రీ, డారిల్ మిచెల్, విల్ ఒరుర్కే, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ శాంట్నర్, జాకబ్ డఫీ, ఇష్ సోధి (2,3 టెస్టులకు), టిమ్ సౌథీ, కేన్ విలియమ్సన్, విల్ యంగ్.

## ఇంపాక్ట్ ప్లేయర్ రద్దు, మరో రూల్ కొనసాగింపు




భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవాళీ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను తొలగించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈ విషయాన్ని రాష్ట్ర సంఘాలకు సోమవారం తెలియజేసింది. ఇంపాక్ట్ ప్లేయర్ సబ్స్టిట్యూట్ రూల్‌ను ప్రయోగాత్మకంగా తొలుత సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో బీసీసీఐ అమలు చేసింది. అనంతరం ఐపీఎల్లోకి తీసుకువచ్చింది. అయితే ఈ నిబంధనపై మిశ్రమ స్పందన వచ్చింది. ఐపీఎల్లో ఎంతో మంది కెప్టెన్లు, కోచ్లు దీన్ని వ్యతిరేకించారు. ఈ రూల్ ఆల్రౌండర్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ప్రధాన వాదన. ఇంపాక్ట్ సబ్స్టిట్యూట్‌తో ఆల్రౌండర్లకు బదులుగా స్పెషలిస్ట్ బ్యాటర్లు లేదా బౌలర్లు తుదిజట్టులో కొనసాగుతున్నారని, అంతేగాక భారీ స్కోరు నమోదు చేయడంలో, విజయవంతంగా భారీ ఛేదనను ముగించడంలో.. ఈ రూల్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మరోవైపు బ్రాడ్‌కాస్టర్లకు ఇది మేలు చేసింది. ధనాధన్ ఇన్నింగ్సులు, భారీ స్కోర్లతో వ్యూవర్షిప్ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్-2027 సీజన్ వరకు ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను కొనసాగిస్తామని ఇటీవల బీసీసీఐ ప్రకటించింది కూడా. కానీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మాత్రం రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. ఈ దేశవాళీ టీ20 టోర్నీ నవంబర్ 23 నుంచి డిసెంబర్ 15 వరకు జరగనుంది.

కాగా, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో రెండు బౌన్సర్ల నిబంధనను మాత్రం కొనసాగిస్తున్నట్లు బీసీసీఐ స్పష్టం చేసింది. ఒక ఓవర్లో రెండు షార్ట్ పిచ్ బంతుల్ని వేయడానికి బౌలర్‌కు అనుమతి ఇవ్వడమే ఈ నిబంధన సారాంశం. తొలుత ముస్తాక్ అలీ టోర్నీలో ప్రయోగాత్మకంగా దీన్ని మొదలుపెట్టారు. ఆ తర్వాత ఐపీఎల్లో కూడా తీసుకువచ్చారు. బౌలర్లకు మేలు చేకూర్చే ఈ నిబంధనను మాత్రం దేశవాళీ టోర్నీలో, ఐపీఎల్‌లో కొనసాగించనున్నారు.



తమిళ అగ్ర హీరో విజయ్ తన చివరి చిత్రాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఓ ఆసక్తికరమైన వార్త వినిపిస్తున్నది. బాలకృష్ణ 'భగవంత్ కేసరి' రీమేక్‌గా ఈ సినిమా రూపొందనున్నదని చెన్నై సమాచారం. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో మమితా బైజు ప్రధాన భూమిక పోషిస్తున్నది. తెలుగులో శ్రీలీల చేసిన పాత్రనే తమిళంలో మమితా బైజు పోషిస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వినిపిస్తున్న వార్తలు కూడా దానికి బలాన్నిస్తున్నాయి. బాలయ్య సినిమాలో శ్రీలీల తన నటనతో ఆకట్టుకున్నది. యాక్షన్ సీన్స్‌లోనూ అదరగొట్టేసింది. మరి మమితా ఆ స్థాయిలో ఆకట్టుకుంటుందా? అనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. మరి విజయ్, పూజా, మమితా కాంబో ఆడియన్స్‌కి ఎలాంటి ట్రీట్ అందిస్తుందో చూడాలి.

## శ్రీలీల పాత్రలో మమితా?..

# సుశాంత్ ఇంట్లో ఏదో తెలియని శక్తి ఉంది

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటిని నటి అదాశర్మ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఆ ఇంటిని రీ మోడలింగ్ చేసిన అదా.. ఇటీవలే కుటుంబంతో సహా అక్కడికి షిఫ్ట్ అయ్యారు. అయితే.. ఆమె పబ్లిసిటీ కోసమే ఇలా చేస్తున్నారని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా వీటిపై అదా స్పందించారు. ఒక నటిగా తనకు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఇలాంటివాటిని పట్టించు కోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ఆ ఇంటిని ఉద్దేశించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'మన జీవితంలో చేయాల్సిన పనులు చాలా ఉంటాయి. అభిప్రాయాలు తెలపడానికి మన దేశంలో పూర్తి హక్కు ఉంటుంది. నేను ఈ ఇంటిని కొనుగోలు చేయడంపై కూడా ఎవరి అభిప్రాయాలు వాళ్లు వెల్లడించారు. 'నేను మంచి వ్యక్తిని' అని రుజువు చేసుకోవాల్సిన అవసరం లేదు. నాకు చేయాలనిపించినది నేను చేశా. నా కోసం ఎవరూ మారకూడదని నేను అనుకుంటాను. అదే రూల్ ఇతరులకు వర్తిస్తుంది. వారి కోసం నేను నా పద్ధతిని మార్చుకోను' అని చెప్పారు. ఇక సుశాంత్ ఇంటి గురించి మాట్లాడుతూ.. 'నాకు ఈ ఇల్లు ఎంతో నచ్చింది. మా అమ్మ, అమ్మమ్మతో కలిసి ఇక్కడ ఉంటున్నాను. ఈ ఇంట్లో ఏదో తెలియని శక్తి ఉంది' అని తెలిపారు. గతంలోనూ ఈ ఇంటిపై అదా ఇలాంటి కామెంట్సే చేశారు. సుశాంత్ ఇంటిని చూడగానే తనకు ఎంతో పాజిటివ్‌గా అనిపించిందన్నారు. అందుకే కొన్నట్లు వెల్లడించారు. మొత్తం రీమోడలింగ్ చేశానన్నారు. మొదటి అంతస్తుని గుడిలా మార్చేసినట్లు చెప్పారు. ఒక గదిని మ్యూజిక్ రూమ్‌గా, మరో దాన్ని డ్యాన్స్ స్టూడియోగా చేశానన్నారు. టెర్రస్ మొత్తం గార్డెన్‌లా మార్చేసినట్లు తెలిపారు.

నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ 2020 జూన్ 14న ఆత్మహత్య చేసుకున్నారు. తన నివాసంలోనే ఉరి వేసుకున్నారు. సినిమాల్లో అవకాశాలు లేకపోవడం, వ్యక్తిగత కారణాల వల్ల మానసిక కుంగుబాటుకు గురి కావడంతోనే ఆయన మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఇప్పుడు అదే ఇంటిని అదా కొనుగోలు చేసి అందులోకి షిఫ్ట్ కావడంతో బాలీవుడ్‌లో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.




# శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుకుంటున్నా..

కొత్త సినిమా 'దేవర' పార్ట్-1కు దక్కిన ఆదరణపై జూనియర్ ఎన్టీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. చిత్ర బృందం, ప్రేక్షకులు, అభిమానులకు సోషల్ మీడియా వేదికగా ఎన్టీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ సందేశం ఇచ్చారు జూనియర్ ఎన్టీఆర్. దేవర్ పార్ట్-1కి అందుతున్న అద్భుతమైన స్పందనకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమా ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంటుంది. నా సహ నటులైనా సైఫ్ అలీఖాన్, జాన్వీ కపూర్, ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్.. వారి పాత్రలకు ప్రాణం పోసి, మా కథకు జీవం ఇచ్చారని జూనియర్ ఎన్టీఆర్ ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సినిమాను తెరకెక్కించిన దర్శకుడు కొరటాల శివకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనిరుధ్ అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ, సాబు ప్రొడక్షన్ డిజైన్, యుగంధర్ వీఎఫ్ఎక్స్, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్‌తో ఈ చిత్రాన్ని అద్భుతంగా మలిచి నందుకు ధన్యవాదాలు. నిర్మాతలు సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ కొసరాజుకు ధన్యవాదాలు. ప్రపంచం నలుమూలల ఇంతటి





ఆదరణ చూపిస్తున్న ప్రేక్షక దేవుళ్లకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు. నా కుటుంబ సభ్యులైన నా అభిమానులకు, గత నెల రోజులుగా దేవర చిత్రాన్ని ఒక పండుగలా జరుపుకుంటున్నందుకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీరు చూపించే ప్రేమ అభిమానమే నన్ను ఈ స్థాయికి చేర్చింది. మీరు ఎల్లప్పుడూ గర్వపడే చిత్రాలు చేస్తూనే ఉండడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. దేవర్ పార్ట్ 1 చిత్రాన్ని మీ భుజాలపై మోసి, ఇంతటి ఘన విజయాన్ని అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జూనియర్ ఎన్టీఆర్ పేర్కొన్నారు.




# యోధుడిగా సాయి దుర్గ తేజ్..

సాయి దుర్గ తేజ్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం SDT18. రోహిత్ కేపీ దర్శకత్వం (డెబ్యూ) వహిస్తున్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం SDT18 గ్లింప్స్ షేర్ చేశారు. ధైర్యాన్ని తన కవచంగా, ఆశయే ఆయుధంగా.. అతడు చివరిగా నిలబడి ఉన్నాడు.. అంటూ తిరుగులేని మెగా సుప్రీమ్ హీరోకి మూవీ టీం శుభాకాంక్షలు తెలియజేసింది. సాయి ధరమ్ తేజ్ పవర్‌ఫుల్ పుట్టినరోజు సందర్భంగా ఆర్కాడీ ప్రపంచంలోకి ప్రత్యేక ప్రవేశం.. అంటూ విడుదల చేసిన గ్లింప్స్‌తో సాయి దుర్గ తేజ్ కండలు తిరిగిన దేహంతో శక్తివంతమైన శూలాన్ని పట్టుకొని స్టన్నింగ్ విజువల్స్‌తో పీరియాడిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లనున్నట్టు గ్లింప్స్ చెబుతోంది. ఈ చిత్రాన్ని హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నారు. కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోంది. ఈ మూవీలో ఐశ్వర్యలక్ష్మి వసంత పాత్రలో కనిపించనుండగా.. దీనికి సంబంధించిన లుక్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం 1947 హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్టు తెలుస్తుండగా.. సాయి దుర్గ తేజ్ ఒక యోధుడి పాత్రలో నటిస్తున్నట్టు గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది.




Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A, Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana. , **EDITOR: VUPPARI RAMESH KUMAR**. **RNI Reg No.TELTEL/2016/72952**.